http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక


శుక్రవారం 6 డిసెంబర్ 2024

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad



## పీఎస్ఎల్వీ సీ-59 సూపర్ సక్సెస్

- సూర్యుడి సీక్రెట్స్ తెలిసినట్లే..
- శ్రీహరికోట నుంచి నింగిలోకి దూసుకెళ్లిన పీఎస్ఎల్వీ సి-59
- యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన ఉపగ్రహాలను మోసుకెళ్లిన రాకెట్
- నిప్పులు చిమ్ముతూ రోదసికి ఎగిసిన పీఎస్ఎల్వీ-సి59
- శాస్త్రవేత్తలను అభినందించిన ఇస్రో చైర్మన్

# కేసీఆర్ గారూ... అసెంబ్లీకి రండి

- కేసీఆర్ సభకు వచ్చి సూచనలివ్వాలని విజ్ఞప్తి
- తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు కేసీఆర్‌ను ఆహ్వానిస్తాం
- కిషన్ రెడ్డి, బండి సంజయ్‌ని కూడా ఆహ్వానిస్తామన్న ముఖ్యమంత్రి
- ప్రభుత్వం అంటే 64 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాత్రమే కాదని వ్యాఖ్య
- ఈ నెల 9 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తాం



హైదరాబాద్

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఆహ్వానిస్తామని, మంత్రి పొన్నం ప్రభాకర్ వెళ్లి ఆయనను ఆహ్వానిస్తారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌ని కూడా ఆహ్వానిస్తామన్నారు. ఈ నెల 9న విగ్రహావిష్కరణ ఉంటుందన్నారు. మనలో తమిళనాడు స్ఫూర్తి లోపించిందని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం అంటే 64 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాత్రమే కాదని, 119 మంది ఎమ్మెల్యేలు కలిస్తేనే ప్రభుత్వం అవుతుందన్నారు. ప్రతిపక్ష నేత కుర్చీ ఖాళీగా ఉండటం రాష్ట్రానికి మంచిదా? అని ప్రశ్నించారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని... ఆయన తన చతురతతో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని సూచించారు. కేసీఆర్ గారూ... అసెంబ్లీ సమావేశాలకు రండి, - మిగతా3లో



## ప్రజలకు చట్టాలంటే భయం లేదు

- వారి నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు
- రోడ్డు ప్రమాదాల వల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన
- తానూ రోడ్డు ప్రమాద బాధితుడేనని వ్యాఖ్య
- ప్రజల సహకారం లేకుండా రోడ్డు ప్రమాదాలు తగ్గించలేమన్న కేంద్రమంత్రి
- రోడ్డు ప్రమాదాల్లో ఏడాదిలో 1.68లక్షల మంది దుర్మరణం..
- ఆందోళన వ్యక్తం చేసిన నితిన్ గడ్కరీ



## మహారాష్ట్ర సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణం

- డిప్యూటీ సీఎంలుగా షిండే, పవార్
- సీఎంగా ప్రమాణం చేయించిన గవర్నర్ రాధాకృష్ణన్
- ముంబైలోని ఆజాద్ మైదానంలో ప్రమాణ స్వీకారోత్సవం
- హాజరైన ప్రధాని, ఏపీ సీఎం, కేంద్రమంత్రులు



## రేవంత్ రెడ్డి మీ పాలన మార్పు మార్కు ఇదేనా

- రాజ్యాంగాన్ని కాపాడుదామని రాహుల్ గాంధీ గారు రాజ్యాంగం చేతిలో పట్టుకొని తిరుగుతడు...
- నువ్వేమో తెలంగాణలో అడుగడుగునా రాజ్యాంగ ఉల్లంఘన చేస్తూనే ఉంటవు...
- ప్రజాక్షేత్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని, వెంట పడుతూనే ఉంటాం

# నాణ్యమైన భోజనం అందించాలి

- తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు..
- పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం అంశంలో హైకోర్టు కీలక ఆదేశాలు
- భోజనం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై నివేదిక కోరిన హైకోర్టు
- ప్రభుత్వం రెండు కమిటీలను ఏర్పాటు చేసిందన్న ఏఏజీ
- నాణ్యమైన భోజనం కోసం నిధులను 40 శాతం పెంచినట్లు చెప్పిన ఏఏజీ
- తదుపరి విచారణను కోర్టు 6 వారాలకు వాయిదా




హైదరాబాద్

తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అంశంపై దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. పాఠశాల్లలో తప్పనిసరిగా విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మేరకు పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించాలని ఆదేశించింది. భోజనం వికటించిన విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనలకు సంబంధించిన నివేదిక సమర్పించాలంటూ విచారణను ఆరువారాలకు వాయిదా వేసింది. - మిగతా3లో

# త్వరల్లో.. భారీగా బదిలీలు?

- అధికారుల తీరుపై రేవంత్ అసంతృప్తి
- ప్రతి చిన్న విషయానికి తాను చెప్పే తప్ప పనిచేయడం లేదని పలువురు అధికారుల పనితీరుపై గుర్రుగా ఉన్నారట
- ఇక చేసేదేం లేదు ప్రక్షాళన చేపడుదామని ఫిక్స్ అయిపోయారట
- కీలక శాఖల్లో ఉన్నత హోదాల్లో ఉండి సరిగ్గా పనిచేయని అధికారులను మార్చేయాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.



హైదరాబాద్

రేవంత్ సర్కార్‌లోని కొందరు అధికారుల్లో ఒకరు ఈస్ట్ అంటే మరొకరు వెస్ట్ అంటున్నారట. ప్రభుత్వం ఒకటి చెప్తే తామొకటి చేస్తున్నారట. ఇన్నాళ్లు చూస్తూ వదిలేసిన సీఎం.. వన్ ఇయర్ ప్రోగ్రెస్ రిపోర్ట్ చూశాక..కొందరు అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తిగా ఉన్నారట. ప్రతి చిన్న విషయానికి తాను చెప్తే తప్ప పనిచేయడం లేదని పలువురు ఎయాల పనితీరుపై గుర్రుగా ఉన్నారట సీఎం. ఇక చేసేదేం లేదు ప్రక్షాళన చేపడుదామని ఫిక్స్ అయిపోయారట. కీలక శాఖల్లో ఉన్నత హోదాల్లో ఉండి సరిగ్గా పనిచేయని అధికారులను మార్చేయాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.వాళ్ల పొజీషన్‌లో ఎవరినీ తీసుకోవాలో కూడా ఓ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. అంతా అనుకున్నట్లు జరిగితే ఈ పది రోజుల్లోనే సెక్రటేరియట్‌లోని కీలక శాఖల అధికారుల మార్పులు, చేర్పులు - మిగతా3లో

## ఆనాడు రేవంత్ రెడ్డిని చిన్న కేసులో అరెస్ట్ చేశారు

- మరోసారి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు..
- బీఆర్ఎస్ నేతలకు అధికారం పోయాక కార్యకర్తలు గుర్తుకు వస్తున్నారని విమర్శ
- తెలంగాణ కోసం మంత్రి కోమటిరెడ్డి రాజీనామా చేశారు
- కేసీఆర్ ఫాంహౌస్ నుంచి బయటకు వచ్చి మాట్లాడాలని సూచన

హైదరాబాద్

మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ మరోసారి ఫైర్ అయ్యారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. "కేటీఆర్ భాష దారుణంగా ఉంది. కేటీఆర్ కంటే.. కేసీఆర్ బెటర్‌గా మాట్లాడుతారు. కేటీఆర్ భాష అసహ్యంగా ఉంది" అంటూ విమర్శలు గుప్పించారు. విద్యార్థులు పోరాడితే తెలంగాణ వచ్చిందన్నారు. ఉద్యమంలోకేసీఆర్ కుటుంబంలో ఎవరికి ఒక గీత కూడా పడలేదన్నారు. విద్యార్థులను రెచ్చగొట్టి ఆత్మహత్య - మిగతా3లో



# ప్రజలకు చట్టాలంటే భయం లేదు

రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నప్పటికీ ప్రజల నిర్లక్ష్యం వల్ల బాధితుల సంఖ్య ఏటికేడు పెరుగుతోందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాలంటే ప్రజలకు భయం లేకుండా పోయిందన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల నిత్యం ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. తానూ రోడ్డు ప్రమాద బాధితుడినే అని తెలిపారు. దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై కేంద్ర రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన వ్యక్తం చేశారు. ఎంత ప్రయత్నం చేసినా ఏడాది కాలంలో 1.68లక్షల మంది ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని.. ఇందులో 60శాతం మంది యువకులేనన్నారు. కేంద్రమంత్రి లోక్‌సభలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. రోడ్డు ప్రమాదాలు, ప్రాజెక్టుల్లో నిర్లక్ష్యం, టోల్ సెంటర్ల సంఖ్య వరకు పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. రాష్ట్రీయ లోక్‌తాంత్రిక్ పార్టీ ఎంపీ హనుమాన్ బెనివాల్ లోక్‌సభలో ఢిల్లీ–ముంబయి ఎక్స్‌ప్రెస్‌వే లోపాలను ఎత్తి చెప్పారు. ఇప్పటి వరకు 150 మంది మృతి చెందారని.. దౌసాలోనే 50 మందిపైగా మరణించారని నాగౌర్ ఎంపీ తెలిపారు. ఎక్స్‌ప్రెస్‌వేపై నియమించిన కాంట్రాక్టర్‌లు, అధికారులపై చర్యలు, విచారణ నివేదికకు సంబంధించిన సమాచారం ఇవ్వాలని కోరారు. దీనికి ఆయన బదులిచ్చారు. దేశంలోనే అత్యంత పొడవైన ఎక్స్‌ప్రెస్‌వే అని, ప్రపంచంలోనే అతి తక్కువ సమయంలో నిర్మించినట్లు తెలిపారు.



పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు కేంద్రమంత్రి లోక్ సభలో సమాధానం ఇచ్చారు. దేశంలో ఏడాది కాలంలో 1.68 లక్షల మంది ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని... ఇందులో 60 శాతం మంది యువకులే ఉన్నట్లు తెలిపారు. మహారాష్ట్రలో ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో రోడ్డు ప్రమాదంలో తన కాలు విరిగినట్లు చెప్పారు. అందుకే ఈ అంశం తనకు చాలా ప్రత్యేకమైనదని అన్నారు.

ప్రజాప్రతినిధులు, మీడియా, ప్రజల సహకారం లేకుండా రోడ్డు ప్రమాదాలు తగ్గించడం సాధ్యం కాదన్నారు. జరిమానాలు ఎంత పెంచినా ప్రజలు నిబంధనలు పాటించడం లేదని వాపోయారు. రోడ్ ఇంజినీరింగ్, ఆటోమొబైల్ ఇంజినీరింగ్, సమర్థవంతంగా చట్టాల అమలు, ప్రజలకు అవగాహన... ఈ నాలుగు ముఖ్యమైన అంశాలన్నారు. చాలామంది రెడ్ సిగ్నల్ పడితే ఆగరు... హెల్మెట్ పెట్టుకోరని వాపోయారు. నిన్న తన కళ్లముందే ఓ కారు రెడ్ సిగ్నల్‌ను క్రాస్ చేసిందన్నారు.

రూ.లక్ష కోట్ల ఖరీదుతో వేశామన్నారు. పలుచోట్ల రోడ్డు దెబ్బతిందని.. మరమ్మతులు చేపట్టాలని కాంట్రాక్టర్లను ఆదేశించినట్లు తెలిపారు. ఈ విషయంలో నలుగురు కాంట్రాక్టర్లకు నోటీసులు ఇచ్చి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులపై చర్యలు తప్పవన్నారు. నిర్ణీత సమయంలో పనులు చేయాలని కోరుకుంటున్నామని.. కాంట్రాక్టర్లు గడువులోగా పనులు చేయాల్సిందేనన్నారు. ఎవరితో ఏ విషయంలోనూ రాజీపడబోమన్నారు. ఈ సందర్భంగా ఆయన రోడ్డు ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా దేశంలో ఏడాది కాలంలోనే 1.68లక్షల మంది మరణించారన్నారు. ఇందులో 60శాతం యువకులే ఉన్నారని.. ఇది విచారకరమన్నారు. ప్రమాదాలను అరికట్టేందుకు సమాజం సహకరించాలన్నారు. ఏ అల్లర్లలోనూ ఇంత మంది చనిపోలేదని.. రోడ్డు ప్రమాదాల్లోనేనన్నారు. చనిపోయిన వారిలో 60శాతం మంది బాలబాలికలు ఉన్నాయన్నారు. మహారాష్ట్ర శాసన మండలిలో తాను ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో గాయపడితే నాలుగుచోట్ల ఎముకలు విరిగాయని.. ఈ పరిస్థితిని అర్థం చేసుకున్నానన్నారు. రోడ్డు భద్రత విషయంలో ఎంపీలు సైతం సహకరించాలని కోరారు.

# ట్రంప్ కేబినెట్‌లో భారత్ మూలాల వారికి ప్రాధాన్యం

**వాషింగ్టన్ :** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ 300లకుపైగా ఎలక్టోరల్ ఓట్లు సాధించి ఎన్నికయ్యారు. ఆయన పార్టీ రిపబ్లికన్ కూడా యూఎస్ కాంగ్రెస్‌లో ఘన విజయం సాధించింది. యూఎస్ కాంగ్రెస్ అంటే భారత పార్లమెంటు లాంటిది. ఇందులో హౌస్ ఆఫ్ రిప్రజెంటేటింస్, సెనెట్ ఉంటాయి. హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్ అంటే లోక్‌సభ లాంటింది. సెనెట్ అంటే రాజ్య సభ లాంటింది. లోక్‌సభ లాంటి హౌస్‌ఆఫ్ రిప్రజెంటేవీస్ 300లకుపైగా గెలుచింది రిపబ్లికన్ పార్టీ. ఈ నేపథ్యంలో ట్రంప్ బాధ్యతల స్వీకరణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అయితే ట్రంప్ తన ప్రభుత్వంలోని కీలక పదవులను భర్తీ చేస్తున్నారు. ఇందులో భారత్‌తో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంబంధం ఉన్న నలుగురికి కీలక బాధ్యతలు అప్పగించారు.

**ఎఫ్‌బీఐ డైరెక్టర్‌గా?**

గుజరాత్ మూలాలు ఉన్న కశ్యప్‌ను ట్రంప్ ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ డైరెక్టర్‌గా భారత సంతతి అమెరికన్ అయిన కశ్యప్‌ను ఎంపిక చేశారు. ఆయన అమెరికాలో క్యాష్ పటేల్‌గా గుర్తింపు పొందారు. కాష్ పటేల్ తల్లిదండ్రులు మొదట ఉగాండడాలో ఉండేవారు. అక్కడ ఈడీ అమీన్ పాలనలో ప్రబలిన అరాచకాలను భరించలేక 1970లో అమెరికాలోని లాంగ్ ఐలాండ్‌లో స్థిరపడ్డారు. కాష్ పటేల్ 1980లో న్యూయార్క్‌లోని గార్డెన్ సిటీలో జన్మించారు. 2005లో పేస్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ లా నుంచి జ్యూరిస్ డాక్టర్(టీచర్ ఆఫ్ లా) పొందారు. అనంతరం ఫ్లోరిడాలో ఎనిమిదేళ్లు పబ్లిక్ డిఫెండర్‌గా అంతర్జాతీయ మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, హత్య, మారణాయుధాలకు సంబంధించిన నేరాలు, ఆర్థిక నేరాలకు సంబంధించిన కేసులను వాదించారు. 2014లో అమెరికా న్యాయ శాఖ జాతీయ భద్రతా విభాగంలో ట్రయల్ అటార్నీగా చేరారు. ఆ సమయంలోనే జాయింట్ స్పెషల్ ఆపరేషన్స్ కమాండ్‌కు సేవలందించారు. 2017లో హౌస్ ఇంటెలిజెన్స్ కమిటీలో ఉగ్రవాద నిరోధక విభాగంలో సీనియర్ కౌనిసల్‌గా నియమితులయ్యారు. హౌస్ పర్మినెంట్ సెలక్ట్ కమిటీలో స్టాఫర్‌గా పనిచేశారు. ఆసమయంలోనే ట్రంప్ దృష్టిలో పడ్డారు. ఆయన బృందలో చేరారు. 2016 ఎన్నికల్లో ట్రంప్ గెలుపునకు వీలుగా రష్యా జోక్యం చేసుకుందన్న ఆరోపణలపై జరిపిన దర్యాప్తును రిపబ్లికన్ల తరఫున వ్యతిరేకించడంలో కీలకంగా వ్యవహరించారు. ట్రంప్‌పై బైడెన్ సర్కార్ తీరును



నిరసిస్తూ గవర్నమెంట్ గ్యాంగ్‌స్టర్స్ అనే పుస్తకాన్ని ట్రంప్ సింహంగా చిత్రీకరించి ద ప్లాట్ ఎగైనెస్ట్ ద కింగ్ అనే పుస్తకాన్ని రాశారు. ట్రంప్ గత ఎన్నికల్లో ఓడిపోయినా ఆయనతోనే ఉన్నారు.

**డోజ్ కో చైర్మన్‌గా రామస్వామి..**

భారతీయ సంతతికి చెందిన వ్యక్తి వివేక్ రామస్వామి. తమిళనాకుడు చెందిన ఈయన అమెరికన్ వ్యాపారవేత్త, రచయిత, మరియు రాజకీయ వ్యక్తి. అతడు 1985లో అమెరికాలో జన్మించాడు, కానీ ఆయన భారతీయ వంశానుబంధం కలిగి ఉంటారు. ఆయన తల్లిదండ్రులు భారతదేశం నుండి అమెరికా వచ్చినవారు. వివేక్ రామస్వామి రావుట్ సైన్సెస్ అనే జీవవైవిధ్య మరియు బయోఫార్మస్యూటికల్ సంస్థను స్థాపించారు, ఇది వైద్య పరిశోధన మరియు ఔషధాల అభివృద్ధిలో నిపుణమైన సంస్థ. అంతేకాక, ఆయన 2024లో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల పరమార్థి కోసం తన పేరును ముందుకు పెట్టాడు. వేక్, ఇన్‌క్ అనే పుస్తకాలు రాశాడు. 2024 అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీలో అధ్యక్ష అభ్యర్థిగా పోటీ పడ్డారు. అయితే హిందువు అయిన వివేక్‌కు రిపబ్లికన్లు మద్దతు ఇవ్వలేదు. దీంతో ఆయన పోటీ నుంచి తప్పుకుని ట్రంప్‌కు మద్దతు ఇచ్చారు. దీంతో ఉపాధ్యక్షుడు అవుతారని భావించారు. కానీ ఆ పదవి రాకపోయినా కీలకమైన కొత్త పోస్టును సృష్టించి ఆ బాధ్యతను ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌తో కలిసి అప్పగించారు. డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ(డోజ్) కో చైర్మన్‌గా నియమించారు. కొత్త ప్రభుత్వంలో డోజ్ చాలా కీలకం. ప్రభుత్వ వృథాను ఇది నియత్రిస్తుంది.

**డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్..**

తులసి గబ్బార్డ్ అమెరికన్ రాజకీయ నాయకురాలు. ఈమెకు భారతీయురాలు కాదు. కానీ, ఈమె తల్లిదండ్రులు హిందూ మతం స్వీకరించారు. అందుకే ఆమెకు తులసీ అని పేరు పెట్టారు. హవాయ్ రాష్ట్రం నుండి అమెరికా ప్రతినిధి సభకు ఎన్నికైనవారు. ఆమె 1981లో అమెరికాలో జన్మించారు. తులసి గబ్బార్డ్‌ను ప్రత్యేకంగా ఆమె రాజకీయ ప్రయాణం, మరియు అమెరికాలోని వైవిధ్యమైన సమాజాల పట్ల ఆమె దృష్టితో గుర్తిస్తారు. తులసి గబ్బార్డ్ 2013 నుండి 2021 వరకు అమెరికా హౌస్ ఆఫ్ రెప్రజెంటేటివ్ (ప్రతినిధి సభ) సభ్యురాలిగా పనిచేశారు. తాజాగా మరోమారు ఎన్నికయ్యారు. ఆమె డెమోక్రటిక్ పార్టీకి చెందినవారు కాగా, తన రాజకీయ మార్గదర్శకతలో కొన్ని విశేషమైన ఆలోచనలు మరియు మార్గాలను ప్రదర్శించారు. ముఖ్యంగా, ఆమె విదేశాంగ విధానాలు మరియు సామాజిక సమస్యలపై తన స్పష్టమైన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అయితే ఎన్నిల ముందు డెమొక్రటిక్ పార్టీని వీడి ట్రంప్‌కు మద్దతు తెలిపారు. దీంతో ట్రంప్ ఇప్పుడు డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటలిజెన్స్‌గా నియమించారు.

**ఉపాధ్యక్షుడు..**

అమెరికా ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ బాధ్యతలు చేపట్టబోతున్నారు. ఈయన కూడా భారతీయుడు కాదు. కానీ, భారత సంతతికి చెందిన చిలుకూరి ఉష భర్త, ఆమె ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు. వివేక్ రామస్వామి, చిలుకూరి ఉశ, జేడీ వాన్స్ అక్కడ ఒకే యూనివర్సిటీలో లా చేశారు. ఈ మసయంలోనే వీరు పరిచయం. ఉష, జేడీ వాన్స్ ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వాన్స్ దిగువ మధ్య తరగతికి చెందిన వ్యక్తి. ఇతను రచయిత. జేడీ వాన్స్ పూర్తి పేరు జేమ్స్ డ్యాన్ వాన్స్ 1984లో అమెరికాలో జన్మించాడు. హిల్‌బిల్లీ ఈగల్లీ అనే పుస్తకంతో ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాడు. ఈ పుస్తకం, వాణిజ్యంగా విజయవంతంగా ఉన్నప్పటికీ, వాడు తన వృద్ధి చెందిన ఆప్లిచినా ప్రాంతంలోని తన అనుభవాలను మరియు సామాజిక. ఆర్థిక పరిస్థితులను వివరించాడు. ఈ పుస్తకం ఆధారంగా 2020లో ఒక సినిమా కూడా రూపొందించబడింది. వాన్స్ 2022లో ఒహియో రాష్ట్రం నుండి సెనెటరాగా పోటీ చేసి గెలిచారు. అతను రిపబ్లికన్ పార్టీ సభ్యుడిగా పనిచేస్తున్నాడు. అనూహ్యంగా రిపబ్లికన్ పార్టీ ఉపాధ్యక్షుడిగా ఎంపికయ్యాడు.

# డేంజర్‌లో ముల్లాపెరియార్ డామ్

**తిరువనంతపురం :** సాగునీటి ప్రాజెక్టులు, జలాశయాలు ఉంటే.. అక్కడ గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయి. పంటలు బాగా పండుతాయి. సాగు, తాగునీటికి కొరత ఉండదు. కానీ, మన దేశంలోని ఓ డ్యామ్ ఇప్పుడు లక్షల మందిని భయపెడుతోంది. ఎప్పుడు కూలుతుందో అని ప్రజలు భయం భయంగా జీవనం సాగిస్తున్నారు. ఇరు రాష్ట్రాల మధ్య నెలకొన్న వివాదం కారణంగా ప్రమాదం జరుగకుండా నివారించే చర్యలపై నిర్లక్ష్యం చేస్తున్నారు. ఆ ప్రాజెక్టే.. కేరళలో ఉన్న 130 ఏళ్ల చరిత్ర ఉన్న ముల్ల పెరియార్ డ్యాం. పురాతన డ్యాం ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి. భారీ వర్షాలు కురిసినప్పుడు సమీప గ్రామాలు, పట్టణాల ప్రజలు భయంతో వణికిపోతున్నారు. ప్రస్తుతం తమిళనాడులో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మరోసారి ముల్ల పెరియార్ డ్యామ్‌పై చర్చ జరుగుతోంది. ఈ డ్యామ్ బద్ధలైతే ఐదు జిల్లాల్లో ఊహకందని నష్టం జరుగుతుందని అంచనా వేస్తున్నారు. 4.5 లక్షల మంది ప్రజలతోపాటు, వారి ఆస్తులను మింగేస్తుంది. అని ఆనకట్ట భద్రతను పరిశీలిస్తున్న నిపుణులే హెచ్చరిస్తున్నారు. తమిళనాడులో ఉన్న పెరియార్ నదిపై 1880లో అప్పటి బ్రిటిస్ ప్రభుత్వం మద్రాసు ప్రెసిడెన్సీలో అధికారంలో ఉన్న ట్రావెన్ కోసం సంస్థానానికి అధిక వ్యవయంతో నిర్మించిన ముల్ల పెరియార్ డ్యామ్ 1895 లో పని ప్రారంభించింది. నిర్మాణంలో ఉపయోగించిన మోర్టార్ ఈ రికీ డ్యామ్‌లో 8,100 ఎకరాల్లో సుర్ఖీ, సున్నపురాయి మిశ్రమంగా ఉంది. డ్యామ్‌పై వివాదం మిలియన్ల మంది ప్రజల జీవితాలను ప్రమాదంలో పడేసే చెత్త రాజకీయంగా దిగజారింది. ఆనకట్ట



పెరియార్ నదిపై నిర్మించబడింది, ఇది అంతర్ రాష్ట్ర నది కాదు. కొత్త డ్యామ్ నిర్మాణం కోసం ముందుకు వెళ్లేందుకు కేరళ ప్రభుత్వానికి తమిళనాడు నుంచి ఎలాంటి గ్రీన్ సిగ్నల్ అవసరం లేదు. ఇక డ్యామ భద్రతపై అధ్యనం చేసిన ప్రముఖ హైడ్రాలజిస్ట్, ఢిల్లీలోని ఐఐటీ సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపత ప్రొఫెసర్ ఎకే.గోసైన్ భారీ వర్షాలుకురిస్తే డ్యాం కూలిపోవడం ఖాయమని తెలిపారు.ఇదిలా ఉంటే ముల్ల పెరియార్ డ్యామ్ తహిళనాడులో ఐదు జిల్లాలకు తాగునీటి సరఫరా, సాగునీటి సరఫరా చేస్తుంది. విద్యుత్ ఉత్పత్తి అవసాల కోసం పూర్తిగా ముల్లు పెరియార్ డ్యామ్‌పై ఆధారపడి జీవిస్తోంది. రామనాథపురం, తేని, దిండిగల్, శివగంగ, మధురై జిల్లాలు ఈ డ్యామ్ నుంచి పూర్తిగా నీటిపై ఆధారపడి ఉన్నాయి. మొత్తం పరీవాహక ప్రాంత, డ్యామ్ మొత్తం కేరళకు చెందిన భూమిలో నిర్మించింది. బ్రిటిష్ ఇంజినీర్ అయిన జాన్ పెన్నిక్యూక్ తన ఇంటి నిధులతో డ్యామ్ నిర్మిచాడని తహిళనాడుకు చెందిన ప్రభుత్వం వాదించినా కొత్త డ్యామ్ నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలో ఉన్నారు.

## పీఎస్ఎల్‌వీ సీ-59 సూపర్ సక్సెస్



పీఎస్ఎల్‌వి సి-59 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. శ్రీహరి కోట నుంచి ఇస్రో చేసిన ఈ రాకెట్ ప్రయోగం సూపర్ సక్సెస్ అయ్యింది. ప్రోబా-3 ఉపగ్రహాలను కక్ష్యలోకి విజయవంతంగా పంపింది. ఈ ప్రోబా-3ని యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ రూపొందించింది. సూర్యుడిపై పరిశోధలనకు గానూ ఈ ప్రోబా-3 ఉపయోగపడనుంది. ఈ ఉపగ్రహాలు సూర్యకిరణాలపై మరింత డెప్త్‌గా అధ్యయనం చేయనున్నాయి. కరోనా పరిశీలనలో ఇబ్బందులను అధిగమించేలా ఈ ఉపగ్రహాలను రూపొందించారు శాస్త్రవేత్తలు. వాస్తవానికి బుధవారం సాయంత్రం 4:08 గంటలకు ప్రయోగించాల్సిన పీఎస్ఎల్వీ సీ-59 రాకెట్ ప్రయోగం వాయిదా పడింది. నిన్న మధ్యాహ్నం 2:38 నిమిషాలకు శ్రీహరికోట సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్‌లో దీనికి కౌంట్ డౌన్ మొదలైంది. ఇంతలో సాంకేతిక సమస్య తలెత్తడంతో ఈ ప్రయోగాన్ని గురువారానికి వాయిదా వేశారు. గురువారం సాయంత్రం 4:12 గంటలకు ఇస్రో ఈ రాకెట్‌ను ప్రయోగించింది. పీఎస్ఎల్వీ సి-59 ద్వారా మూడు ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చింది. యూరోపియన్ స్పేష్ ఏజెన్సీ.. ప్రోబా-3ని రూపొందించంది. ఈ మిషన్ ద్వారా రెండు ఉపగ్రహాలను నింగిలోకి పంపించారు. వీటిని ఒకే కక్ష్యంలో ఏర్పాటు చేశారు. ఇది భూమి నుంచి 60 వేల కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా సూర్యడి బాహ్య వాతావరణమైన కరోనాపై కీలక పరిశోధనలు జరపనున్నారు. దీనిపై నిఘా పెట్టడం ద్వారా ఎప్పటికప్పుడు అప్ డేట్స్ తెలుసుకోనున్నారు. ఈ రెండు ఉపగ్రహాలు పరస్పర సమన్వయంతో ఒకే భూ కక్ష్యలో పయనిస్తుంటాయి. భవిష్యత్తులో కృత్రిమ సూర్యుడిని సృష్టించడం వంటి ప్రయోగాలకు కూడా ఈ ఉపగ్రహాలు కీలకం కానున్నాయి.

**శాస్త్రవేత్తలను అభినందించిన ఇస్రో చైర్మన్**

ఈ ప్రయోగం సక్సెస్ అయిన నేపథ్యంలో, ఇస్రో చైర్మన్ డాక్టర్ సోమనాథ్ శాస్త్రవేత్తలను అభినందించారు. సూర్యుడి బాహ్య వాతావరణం కరోనాపై ప్రోబా ఉపగ్రహాలు చేపట్టే ప్రయోగాలకు శుభాకాంక్షలు తెలుపుకుంటున్నామని వెల్లడించారు. ఎన్ఎస్ఐఎల్ భాగస్వామ్యంతో ఈ ప్రయోగం చేపట్టామని తెలిపారు. పీఎస్ఎల్వీ రాకెట్ సామర్థ్యానికి ఈ ప్రయోగం గీటురాయిలా నిలుస్తుందని ఇస్రో ఓ ప్రకటనలో పేర్కొంది. అంతర్జాతీయ అంతరిక్ష ఆవిష్కరణల రంగంలో భారత్ కీలక పాత్ర ఈ ప్రయోగం ద్వారా స్పష్టమైందని వివరించింది.

## మహారాష్ట్ర సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణం



మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఫడ్నవీస్‌తోపాటు డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ సైతం ప్రమాణం చేశారు. వారితో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ప్రమాణం చేయించారు. ముంబయిలోని ఆజాద్ మైదానంలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, నిర్మలా సీతారామన్, శివరాజ్‌సింగ్ చౌహాన్, రాందాస్ అథవాలే, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, బీహార్ సీఎం నితీశ్ కుమార్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ సహా బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. అలాగే, వ్యాపారవేత్త ముఖేశ్ అంబానీ, మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్-అంజలి దంపతులు, బాలీవుడ్ నటులు షారుఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్, సంజయ్ దత్, రణ్‌బీర్ కపూర్, రణ్‌వీర్‌సింగ్ సహా ఇతర ప్రముఖులు హాజరయ్యారు. ఇటీవలే జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయం సాధించింది. కూటమిలోని బీజేపీకి 132 సీట్లతో అధిపెద్ద పార్టీగా అవతరించింది. షిండే శివసేనకు 57, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 41 సీట్లు దక్కాయి. దేవేంద్ర ఫడ్నవీస్ సీఎంగా మూడోసారి ప్రమాణస్వీకారం చేశారు. దేవేంద్ర ఫడ్నవీస్ తండ్రి గంగాధర్ ఫడ్నవీస్ జనసంఘ్, బీజేపీలో చురుగ్గా పని చేశారు. 1989లో ఏబీవీపీ ద్వారా విద్యార్థి రాజకీయాల్లోకి ప్రవేశించిన ఫడ్నవీస్ 22 ఏండ్ల వయసులోనే నాగ్‌పూర్ కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు. 1997లో 27ఏండ్లకే మేయర్‌గా బాధ్యతలు స్వీకరించారు. 1999 నుంచి వరుసగా ఎమ్మెల్యేగా గెలుస్తూ వచ్చిన ఆయన.. 2014లో మొదటిసారి మహారాష్ట్ర సీఎంగా ఎన్నికయ్యారు. 2019 నవంబర్ 23న రెండోసారి సీఎంగా ప్రమాణం చేశారు. అయితే, సరిపడా శాసనసభ్యుల బలం లేకపోవడంతో మూడు రోజులకే రాజీనామా చేయాల్సి వచ్చింది. 2022 జూన్‌లో శివసేనలో షిండే తిరుగుబాటు చేసి సీఎం సీఎంగా బాధ్యతలు చేపట్టారు. షిండే కేబినెట్‌లో ఫడ్నవీస్ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వర్తించారు.

## షిండే శకం ముగిసింది...

## ఆయన ఇక ముఖ్యమంత్రి కాలేరు

**బీజేపీ ఇన్నాళ్లూ ఆయనను ఉపయోగించుకుందన్న రౌత్**

**అవసరమైతే షిండే పార్టీని విచ్ఛిన్నం చేయగలదని వ్యాఖ్యలు**

**మహాయుతిలో ఏదో జరుగుతోంది... రేపైనా బయటకొస్తుందన్న రౌత్**

ఏక్‌నాథ్ షిండే శకం ముగిసిందని, ఇక ఆయన ఎప్పటికీ ముఖ్యమంత్రి కాలేరని శివసేన (యూబీటీ) వర్గం నేత సంజయ్ రౌత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ... బీజేపీ ఇన్నాళ్లూ షిండేను ఉపయోగించుకుందని, ఇప్పుడు పక్కకు పెట్టిందని ఆరోపించారు. ఇప్పుడు బీజేపీకీ ఆయన అవసరం కూడా లేదన్నారు.



అవసరమైతే షిండే పార్టీని కూడా విచ్ఛిన్నం చేయగలదన్నారు. ఇది ప్రధాని మోదీ రాజకీయ వ్యూహం అని విమర్శించారు. బీజేపీతో ఎవరైతే కలిసి పని చేస్తారో వారిని క్లోజ్ చేస్తారని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ మెజార్టీ సీట్లు గెలుచుకుందని, కానీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు వారికి 15 రోజుల సమయం పట్టిందన్నారు. అంటే, మహాయుతిలో ఏదో జరుగుతోందని అర్థం చేసుకోవచ్చన్నారు. ఏం జరుగుతుందనేది రేపైనా వెలుగు చూస్తుందన్నారు. మహాయుతి కూటమి నేతలు మహారాష్ట్ర కోసమో... దేశం కోసమో పని చేయడం లేదన్నారు. వారు స్వార్థ రాజకీయాల కోసం, అధికారం కోసం ఒక్కటయ్యారన్నారు. కాగా, ఈరోజు సాయంత్రం దేవేంద్ర ఫడ్నవీస్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తున్నారు. ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ ఉపముఖ్యమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

# ఆనాడు రేవంత్ రెడ్డిని చిన్న కేసులో అరెస్ట్ చేశారు

-మొదటిపేజీ తరువాయి

చేసుకునేలా చేశారని విమర్శించారు. కేటీఆర్‌కు కామన్ సెన్స్ లేదన్నారు.


బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చిన్న డ్రోన్ కేసులో కక్షపూరితంగా అరెస్ట్ చేశారని మంత్రి కొండా సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలకు అధికారం పోయాక కార్యకర్తలు గుర్తుకువస్తున్నారని విమర్శించారు.

హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ... మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని గంధపు చెక్కల వ్యాపారి అంటూ ఒక బీఆర్ఎస్ నాయకుడు అగౌరవంగా మాట్లాడారని మండిపడ్డారు. కోమటిరెడ్డి సోదరుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ వారికి లేదన్నారు. తెలంగాణ కోసం కోమటిరెడ్డి రాజీనామా చేశారని గుర్తు చేశారు.

కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కక్షపూరిత రాజకీయాలు చేయదన్నారు. కానీ బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నేతల పట్ల కక్షపూరితంగా వ్యవహరించిందని ఆరోపించారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. అసెంబ్లీకి రాని నాయకుడు ప్రతిపక్ష నేత ఎలా అవుతారని ప్రశ్నించారు. కేసీఆర్ ఫాంహౌస్ నుంచి బయటకు వచ్చి మాట్లాడాలన్నారు.

### అవన్నీ బీఆర్ఎస్ నేతల భ్రమలే..

రేవంత్‌పై కేటీఆర్ పిచ్చి కూతలు కూస్తున్నారని.. తెలంగాణ ఉద్యమంలో కేటీఆర్ ఎక్కడున్నారని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం వస్తుందని తెలిశాక కేటీఆర్, కవిత తట్టాబుట్టా సర్దుకొని ఉద్యమంలోకి వచ్చారని వ్యాఖ్యలు చేశారు. రేవంత్



సక్సెస్ వెనక ఎంత శ్రమ ఉందో తెలుసుకోవాలన్నారు. ప్రతి దానికి రేవంత్‌పై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ కులాలలపై సూక్ష్మంగా ఆలోచిస్తూ వారి ఎదుగుదల కోసం రేవంత్ పనిచేస్తున్నారని తెలిపారు. ప్రతిపక్ష నాయకుడు ఫాం హౌస్‌లో పడుకున్నారని విమర్శించారు. కేటీఆర్ మీడియా ముందు ఏం మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజలు కడుపునిండా తిని, కంటి నిండా నిద్రపోయారని బీఆర్ఎస్ నాయకులు భ్రమ పడుతున్నారన్నారు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను చూసి ప్రతిపక్షాలు తట్టుకోలేకపోతున్నాయని.. అందుకే ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్నారని మండిపడ్డారు. కేటీఆర్ ఉచ్చులో విద్యార్థులు పడొద్దని హితవుపలికారు. గతంలో పెట్రోల్ క్యాన్ తెచ్చుకొని అగ్గిపెట్టె మర్చిపోయారని.. ఇప్పుడు పెట్రోల్ క్యాన్ తెచ్చుకుంటే అగ్గిపెట్టెలు బీఆర్ఎస్ కార్యకర్తలే తెచ్చుకుంటారంటూ మంత్రి వ్యాఖ్యలు చేశారు.

### వారివి ఉత్తుత్తి రాజీనామాలు...

అలాగే బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డిపై కూడా మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి గంధపు చెక్కల బిజినెస్ మడత పెట్టుకోవాలన్నారు. సహచర మంత్రిని తిట్టినందుకే రెస్పాండ్ కావాల్సి వస్తుందన్నారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేపై మాట్లాడాలంటే తన స్థాయి తగ్గుతుందంటూ వ్యాఖ్యలు చేశారు. కోమటిరెడ్డి బ్రదర్స్‌కు ప్రజలపై ఎంత ప్రేమ ఉంటుందో అందరికీ తెలుసన్నారు. ఉద్యమంలో బీఆర్ఎస్ నేతలు ఉత్తుత్తి రాజీనామాలు చేశారని.. తెలంగాణ కోసం కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రి పదవికి రాజీనామా చేశారని చెప్పుకొచ్చారు. పోటీ చేసిన అభ్యర్థిని కలెక్టర్‌కు పరిచయం చేస్తే తప్పా అని ప్రశ్నించారు. "హుజూరాబాద్ పిచ్చోడు అసెంబ్లీలో అరుస్తాడు. అసెంబ్లీలో హుజూరాబాద్ ఎమ్మెల్యే చప్పట్లు కొట్టి డ్యాన్సులు చేస్తాడు. కౌశిక్ రెడ్డి చిన్నపిల్లల కంటే దారుణంగా మాట్లాడుతున్నాడు" అంటూ దుయ్యబట్టారు.

### తెలంగాణ తల్లి విగ్రహంపై..

రేవంత్ రెడ్డిని అరెస్టు చేసినట్టు తాము అరెస్టు చేయాలనుకుంటే బీఆర్ఎస్ నేతలంతా జైల్లో ఉండేవాళ్ళన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో బీఆర్ఎస్ నేతల హస్తం లేకపోతే ఆఫీసర్లను దేశం ఎందుకు దాటించారని ప్రశ్నించారు. చేసేది న్యాయమే అయితే సోషల్ మీడియాను వేరే దేశం నుంచి నడపాల్సిన అవసరం ఏంటని నిలదీశారు. అలాగే "యూట్యూబ్‌లో జరిగిన దానిపై మేం కొంత దూకుడుగా ఉండాల్సింది. మా వైఫల్యం కొంత ఉంది" అని తెలిపారు. తెలంగాణ తల్లిని దొరసాని లాగా చేశాని.. తెలంగాణ తల్లిని కవిత లాగా తయారు చేశారన్నారు. బంగారు ఆభరణాలు, వడ్డాణాలు పెట్టి తెలంగాణ తల్లిని తయారు చేశారని అన్నారు. సబ్బండ వర్గాల ప్రతినిధిగా తెలంగాణ తల్లిని తయారు చేస్తామని మంత్రి కొండా సురేఖ వెల్లడించారు.

# త్వరల్లో భారీగా బదిలీలు?

-మొదటిపేజీ తరువాయి

ఉంటాయంటున్నారు. ఈ నేపథ్యంలో ఏ అధికారికి ఏం పోస్ట్ దక్కబోతుంది.? ఇప్పుడున్న పోస్ట్ కంటే తక్కువ పోస్ట్‌కు వెళ్లేదెవరు.? ఏ అధికారి అందలమెక్కబోతున్నారు.? లూప్ లైన్‌లోకి వెళ్లేదెవరనే చర్చ సెక్రటేరియట్‌లో హాట్ టాపిక్ మారిందిసమీక్షల్లో సీఎం ఓ డైరెక్షన్‌లో ఆర్డర్స్ ఇస్తే ఔట్ పుట్ మాత్రం ఇంకోలా వస్తుందని భావిస్తున్నారట ప్రభుత్వ పెద్దలు. ప్రభుత్వంపై ప్రజల్లో అనుకున్నంత సానుకూలత లేకపోవడానికి అధికారుల తీరే కారణమన్న చర్చ జరుగుతోంది. బీఆర్ఎస్ హయాంలో పనిచేసినట్లు పలువురు అధికారులు సమర్థవంతంగా పనిచేయడం లేదన్న టాక్ వినిపిస్తోంది. సీఎంవోతో పాటు పలు శాఖల్లో ఉన్నతాధికారులు సమర్థవంతంగా పనిచేయడం లేదట. ఏదైనా అడిగితే ఏదో కారణం చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారట. ఇదే సీఎం రేవంత్ రెడ్డికి ఆగ్రహం తెప్పించిందంటున్నారు. అందుకే అందరినీ మార్చేయండి..పనిచేసే వాళ్లనే కీలక శాఖల్లో పెట్టండి అంటూ ఆర్డర్స్ ఇచ్చేశారట ముఖ్యమంత్రి.ప్రభుత్వం ఆదాయం పెంచే మార్గాలపై అధికారులు దృష్టి పెట్టడం లేదట. కొత్తగా ఆదాయం పెంపు సంగతి పక్కన పెడితే..రెగ్యులర్‌గా ప్రభుత్వానికి వచ్చే ఆదాయమే పడిపోయిందట. అయినా



అధికారుల్లో చలనం కనిపించడం లేదని ప్రభుత్వ పెద్దలు అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక నిర్మల్ జిల్లాలోని ఇథనాల్ ఫ్యాక్టరీ వివాదం విషయంలో కూడా అధికారులు ప్రభుత్వాన్ని ముందే అలర్ట్ చేయలేదంటున్నారు. ఇథనాల్ ఫ్యాక్టరీకి అనుమతులు ఇచ్చింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం.కానీ ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా స్థానికులతో కలిసి ఉద్యమం చేసింది అదే బీఆర్ఎస్ పార్టీ. కానీ ఈ విషయాలను ఉన్నతాధికారులెవరు ప్రభుత్వం దృష్టికి తీసుకురాలేదట. దీంతో చివరికి ఇథనాల్ ఫ్యాకరీ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాల్సి వచ్చింది. అధికారులు పట్టనట్లు వ్యవహరించడం వల్లే..ప్రభుత్వం బద్నాం కావాల్సి వస్తుందని భావిస్తున్నారట ప్రభుత్వ పెద్దలు.ఇక లగచర్ల ఘటన కూడా అధికారుల నిర్లక్ష్యం వల్లే జరిగిందన్న టాక్ వినిపిస్తోంది. భూసేకరణ విషయంలో ముందుచూపుతో వ్యవహరించకుండా..కలెక్టర్‌పై దాడి జరిగే వరకు వ్యవహారం వెళ్లింది. ఉన్నతాధికారులు చొరవ తీసుకుని, ముందస్తు ప్రణాళికతో వ్యవహరించి ఉంటే సర్కార్ వెనకడుగు వేయాల్సి వచ్చేది కాదంటున్నారు.ఇదే క్రమంలో గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్ విషయంలోనూ అధికారుల నిర్లక్ష్యం ఉందన్న అభిప్రాయంలో కాంగ్రెస్ పెద్దలు ఉన్నారట. ఒక ఘటన జరగ్గానే వెంటనే రియాక్ట్ అయి చర్యలు తీసుకుంటే ఇష్యూ పెద్దది అయ్యేది కాదని..కానీ తమకెందుకులే అన్నట్లుగా వ్యవహరించడం వల్లే పరిస్థితి చేయిదాటిపోయే వరకు వచ్చిందంటున్నారు. వీటన్నింటికీ ప్రభుత్వ నిర్ణయాలు ఓ కారణమైతే..అధికారుల పనితీరు సరిగ్గా లేకపోవడమే కారణమన్న టాక్ వినిపిస్తోంది.ఇప్పటివరకు జరిగిన డ్యామేజ్ జరిగిపోయింది. ఇక రెండో ఏడాదిలో అయినా అన్ని లక్ష్యాలను సాధించాలని ఫిక్స్ అయిపోయిందట రేవంత్ సర్కార్. అందుకే బాధ్యతాయుతంగా పనిచేయని అధికారులను ఉపేక్షించొద్దని..ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చుకునే బదులు..మరో అధికారితో పనిచక్కబెట్టుకోవాలని భావిస్తున్నారట ప్రభుత్వ పెద్దలు. ఏ అధికారి బదిలీ అవుతారో..ఎవరికి లూప్ లైనే దిక్కవుతుందో చూడాలి మరి.

# పార్టీల మధ్య గీతం
# తెలంగాణ తల్లి విగ్రహం లొల్లి

**హైదరాబాద్ :** రాష్ట్రానికి అయినా రాష్ట్ర గీతం ఒకటే ఉంటుంది. ఆరాధించే తల్లి కూడా ఒకటే ఉంటుంది. కానీ తెలంగాణకు వచ్చేసరికి సీన్ మారుతోంది. మీ తల్లే మీదే..మా తల్లి మాదే. మీ గీతం మీదే..మా గీతం మాదే అన్నట్లుగా ఉంది పరిస్థితి. ప్రభుత్వం చెప్పిన మాట అపోజిషన్ వినదు. అప్పటి ప్రభుత్వం రూపొందించిన వాటిని ఇప్పటి ప్రభుత్వం ఒప్పుకోదు. దీంతో రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల తర్వాత కూడా లొల్లి కంటిన్యూ అవుతోంది. ఇంతకీ రెండు తల్లులు, రెండు రాష్ట్ర గీతాల లొల్లి పతాకస్థాయికి చేరింది

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు అయిపోయింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర గీతం, తెలంగాణ తల్లి విగ్రహం..రాష్ట్ర చిహ్నం, రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్‌పై టీఎస్ అని పెట్టేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మళ్లీ కథ మొదటికి వచ్చింది. అధికారి పార్టీ తెలంగాణ తల్లిని ఓ రూపంలో కొలుస్తుంటే..అపోజిషన్ బీఆర్ఎస్ తాము ముందుగా రూపొందించిన తెలంగాణ తల్లినే ఆరాధిస్తుంది. ఇక రాష్ట్ర గీతం పరిస్థితి కూడా అంతే. జయజయహే తెలంగాణ విషయంలోనూ ఎవరి గీతం వారిదే అన్నట్లు అయిపోయింది సిచ్యువేషన్.మీ బీఆర్ఎస్ తల్లి మీదే, మా కాంగ్రెస్ తల్లి మాదే అన్నట్లుగా మరో తెలంగాణ తల్లి విగ్రహం సిద్ధం చేయిస్తున్నారు సీఎం రేవంత్. కేసీఆర్ తయారు చేయించిన తెలంగాణ తల్లి విగ్రహంలో ఆయన కూతురు కల్వకుంట్ల కవిత పోలికలు కనిపిస్తున్నాయని రేవంత్ రెడ్డి విమర్శించే వారు. తెలంగాణ తల్లి అంటే గడిలో ఉండే రాణీగారు కారని, రాష్ట్రంలో సామాన్య ప్రజలకు ప్రతీకగా ఉండాలంటూ చెప్పుకొచ్చారు. అప్పుడు మాట్లాడినట్లుగానే ఇప్పుడు తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మారుస్తున్నారు. డిసెంబర్ 9న సెక్రటేరియట్‌లో కొత్త రూపంలో తెలంగాణ తల్లిని ఏర్పాటు చేసేందుకు రెడీ అవుతోంది ప్రభుత్వం. ఇప్పటికే విగ్రహ తయారీ క్లైమాక్స్‌కు చేరుకున్నట్లు తెలుస్తోందితెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని



మార్చడంపై బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానన్న రేవంత్ వ్యాఖ్యలను ప్రస్తావిస్తున్నారు గులాబీ నేతలు. కేసీఆర్ మీద కోపంతో తెలంగాణ విగ్రహాన్ని మారుస్తున్నారని మండిపడుతున్నారు. కొత్త తెలంగాణ విగ్రహంలో సోనియా గాంధీ రూపం కనిపిస్తోందని విమర్శిస్తోంది బీఆర్ఎస్. ఈ క్రమంలోనే డిసెంబర్ 9న కొత్త రూపంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టబోతున్నారు సీఎం రేవంత్. బీఆర్ఎస్ మాత్రం తాము మొదటి నుంచి ఆరాధిస్తున్న తెలంగాణ విగ్రహ రూపాన్నే అదే రోజు మేడ్చల్‌లో ఏర్పాటు చేస్తామంటోంది. ఇలా ఎవరి తల్లి వారిదే అన్నట్లుగా మారిపోయింది పరిస్థితి. బీఆర్ఎస్ హయాంలో రూపొందించి తెలంగాణ తల్లి రూపాన్ని కాంగ్రెస్ సర్కార్ ఒప్పుకోవడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం డిజైన్ చేస్తున్న కొత్త తెలంగాణ తల్లి రూపాన్ని బీఆర్ఎస్ ఒప్పుకోవడం లేదు. ఇలా ఎవరికి తోచినట్లుగా వారు తెలంగాణ తల్లిని ఆరాధిస్తున్నారు.రాష్ట్ర గీతం జయజయహే తెలంగాణ విషయంలోనూ ఇదే రచ్చ జరుగుతోంది. పాత పాటనే తమ పార్టీ సమావేశాల్లో ఆలపిస్తూ వస్తోంది బీఆర్ఎస్. కాంగ్రెస్ నేతలు మాత్రం తాము అధికారంలోకి వచ్చాక మార్చిన గీతాన్ని ఫాలో అవుతున్నారు. వాహనాల నెంబర్ల ప్లేట్‌పై టీఎస్, టీజీ విషయంలోనూ ఎవరూ తగ్గడం లేదు. తెలంగాణ రాష్ట్ర చిహ్నం మార్చినప్పుడు కూడా బీఆర్ఎస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. రాజకీయ ఎత్తుగడల్లో భాగంగా ఎవరూ తగ్గడం లేదు. పదేళ్లు ఓ రూపంలో తెలంగాణ తల్లిని, గీతాన్ని ఆలపించిన జనాలకు ఇప్పుడు కొత్త తల్లి, కొత్త గీతం అందుబాటులోకి తేవడం ఏంటన్న చర్చ తెరమీదకు వస్తోంది. రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల తర్వాత కూడా తెలంగాణ తల్లి, రాష్ట్ర గీతం మీద ఈ పంచాయితీ ఏంటని ఉద్యమకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అధికార, ప్రతిపక్షాలు రాజకీయాలకు పోయి రాష్ట్ర పరువు తీస్తున్నారని మండిపడుతున్నారు ఉద్యమకారులు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో పదేళ్ల పాలన పూర్తయ్యాక..ఇప్పుడు ఎవరి తల్లి వారిదే..ఎవరి గీతం వారిదే అని నడుచుకుంటూ వెళ్తే ఎలా ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే ఊరూరా పాత తెలంగాణ తల్లి విగ్రహాలు ఉన్నాయి. వాటి పరిస్థితి ఏంటని అడుగుతున్నారు. ఏ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఫాలో కావాలి..ఏ గీతాన్ని ఆలపించాలో సాధారణ ప్రజలకు అర్థం కావట్లేదని..ఈ కన్ఫ్యూజన్‌కు ఎండ్ కార్డ్ వేయాలని కోరుతున్నారు. తెలంగాణ తల్లి, రాష్ట్ర గీతంపై అధికార, విపక్షాల పట్టుదలలు ఎంతవరకు వెళ్తాయో చూడాలి మరి.

## కేసీఆర్ గారూ... అసెంబ్లీకి రండి

-మొదటిపేజీ తరువాయి

సూచనలు ఇవ్వండని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

### మీ పిల్లలు తప్పు చేస్తే సర్ది చెప్పాలి

కుటుంబ పెద్దగా మీ పిల్లలు (బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఉద్దేశించి) తప్పు చేస్తే వారికి సర్ది చెప్పాలని సూచించారు. కేసీఆర్ సభకు వచ్చి పెద్దరికాన్ని నిలబెట్టుకోవాలన్నారు. కేసీఆర్ ఇష్టపడ్డా... లేకున్నా ప్రజలు తీర్పు ఇచ్చారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మంచి సంప్రదాయం ఉండేదని, సభలో కొన్ని అంశాలపై చర్చించి ఆ తర్వాత ప్రజల సమస్యలపై ప్రత్యక్షంగా అప్పటి మంత్రులను కలిసి... నిధులు రాబట్టుకునే వాళ్లమని గుర్తు చేసుకున్నారు.

కానీ తెలంగాణ వచ్చాక గత పదేళ్లు అలాంటి అవకాశం లభించలేదన్నారు. కనీసం సీఎం సచివాలయానికి కూడా రాలేదన్నారు. ప్రజలు అన్నీ గమనించి బీఆర్ఎస్‌ను అధికారానికి దూరం చేశారన్నారు. ఇప్పటికైనా వారి ఆలోచన విధానంలో మార్పు రావాలన్నారు. మీ పిల్లలిద్దర్నీ మా పైకి ఉసిగొల్పి ఎందుకిలా చేస్తున్నారని ప్రశ్నించారు. తాము ఎవరినో నిందించుకుంటూ కాలం గడపడం లేదని... ఒక్కో సమస్యను పరిష్కరిస్తూ వెళుతున్నామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు వైఎస్ రాజశేఖరరెడ్డి రిప్రజెంటేషన్ ఇచ్చి సమస్యలపై చర్చించే వారని, వైఎస్ సీఎంగా ఉన్నప్పుడు చంద్రబాబు కూడా అదే తరహాలో ప్రభుత్వానికి సూచనలు చేశారన్నారు. లోపాలను సరిదిద్దుకోవాలని ప్రతిపక్షాలు చెప్పాలన్నారు. కానీ వారు సభకే రావడం లేదన్నారు. ఈ నెల 9 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తామని, దీనికి సంబంధించి ఏమైనా సూచనలు ఉంటే అక్కడ చెప్పాలన్నారు. కాగా, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల పథకం యాప్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇంటి నిర్మాణానికి ప్రతి పేదవాడికి రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తున్నట్లు చెప్పారు. అర్హులైన వారికే ప్రభుత్వం ఇల్లు చెందాలనేది తమ లక్ష్యమన్నారు.

## నాణ్యమైన భోజనం అందించాలి

-మొదటిపేజీ తరువాయి

కేసు విచారణ సందర్భంగా భోజనం వికటించిన ఘటనల్లో ప్రభుత్వం రెండు కమిటీలు ఏర్పాటు చేసిందని ధర్మాసనానికి ఏఏజీ వివరణ ఇచ్చారు. ఈ ఘటనల్లో బాధ్యులైన వారిని ఇప్పటికే సస్పెండ్ చేశామని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు ఏజెన్సీలకు చెల్లించే డబ్బులను 40శాతం పెంచినట్లు తెలిపారు. పిటిషర్ తరఫున సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. ప్రధానమంతి పోషణ్ పథకం కింద గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి కమిటీలు ఉండాల్సి ఉందని.. కమిటీల పర్యవేక్షణ సరిగా లేపకపోవడం వల్లే భోజనం వికటించే ఘటనలు జరుగుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. కమిటీలు సరిగా పనిచేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. దీనికి ఏఏజీ కమిటీ అన్ని బాగానే పని చేస్తున్నాయని బదులివ్వగా.. హైకోర్టు వివరాలను నమోదు చేసుకున్నది.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ మాజీ ఎంపీ

**టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ సమక్షంలో చేరిక**

**కాంగ్రెస్ కండువా కప్పుకున్న బీఆర్ఎస్ నేత ఆత్రం సక్కు**

**అదే బాటలో బీజేపీ మాజీ ఎంపీ సోయం బాపురావు**

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, బీజేపీ మాజీ ఎంపీ సోయం బాపురావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సమక్షంలో వారు అధికార పార్టీలో చేరారు. ఆత్రం సక్కు 2009, 2019లో ఆసిఫాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే ఈ రెండు పర్యాయాలు కూడా ఆయన కాంగ్రెస్ పార్టీ నుంచే విజయం సాధించారు. 2018లో కాంగ్రెస్ నుంచి గెలిచి ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరారు. గత లోక్ సభ ఎన్నికల్లో ఆదిలాబాద్ లోక్ సభ స్థానం నుంచి పోటీ చేసి బీజేపీ అభ్యర్థి గోడం నగేశ్ చేతిలో ఓడిపోయారు. ఆదిలాబాద్ మాజీ ఎంపీ, బీజేపీ నేత సోయం బాపురావు 2019లో బీజేపీ నుంచి పోటీ చేసి గెలిచారు. 2024లో బీజేపీ గోడం నగేశ్‌కు టిక్కెట్ ఇచ్చింది. ఆయన అప్పటి నుంచే అసంతృప్తితో ఉన్నారు. తాజాగా ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లో పార్టీ కార్యాలయంలో వారు కాంగ్రెస్ జెండా కప్పుకున్నారు. మహేశ్ కుమార్ గౌడ్ వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

## రేవంత్ రెడ్డి మీ పాలన మార్పు మార్కు ఇదేనా...



**హైదరాబాద్:** బీఆర్ఎస్ సీనియర్ నేత , మాజీ మంత్రి హరీష్‌రావు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "ఒక ప్రజాప్రతినిధి ఇచ్చిన ఫిర్యాదు నమోదు చేసేందుకు వెనుకడుతరు, మళ్ళీ ఉల్టా కేసు బనాయిస్తరు.. ఇదేం విడ్డూరం... ఇదెక్కడి న్యాయం.. ఇదేం ప్రజాస్వామ్యం.. రేవంత్ మీ పాలన మార్పు మార్కు ఇదేనా.. రాజ్యాంగాన్ని కాపాడుదామని రాహుల్ గాంధీ గారు రాజ్యాంగం చేతిలో పట్టుకొని తిరుగుతడు... నువ్వేమో తెలంగాణలో అడుగడుగునా రాజ్యాంగ ఉల్లంఘన చేస్తూనే ఉంటవు... ప్రజల తరుపున పోరాటం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెడతామంటే అదిరేది లేదు, బెదిరేది లేదు" అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రజాక్షేత్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని, వెంట పడుతూనే ఉంటామని హరీష్ రావు స్పష్టం చేశారు.

### ఉద్రిక్తత

మరోవైపు బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిదగ్గర పోలీసుల మోహరించారు. కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేస్తారంటూ ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. పోలీస్ అధికారుల విధులకు ఆటంకం కల్గించారంటూ కౌశిక్ రెడ్డిపై కేసు నమోదైంది. ఇదిలా ఉండగా మరి కాసేపట్లో కౌశిక్ రెడ్డి నివాసానికి మాజీమంత్రి హరీష్ రావు వెళ్లనున్నారు. ప్రజాప్రతినిధి ఇచ్చిన ఫిర్యాదు నమోదు చేయకుండా.. కౌశిక్ రెడ్డిపై ఉల్టా కేసు పెట్టారంటూ ఆయన మండిపడ్డారు.

### నా ఫోన్ ట్యాప్ చేస్తున్నారు.. కౌశిక్ రెడ్డి

కాగా కొద్ది నెలలుగా సీఎం రేవంత్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ ఐజీ శివధర్‌రెడ్డి తన మొబైల్ ఫోన్ ట్యాప్ చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశికర్‌రెడ్డి ఆరోపించారు. బుధవా రం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం ప్రోద్భలంతో శివధర్‌రెడ్డి తనఫోన్ ట్యాప్ చేసి డ్రగ్స్ కేసులో ఇరికించాలని ప్రయత్నించారన్నారు. తాను కేసు పెట్టేందుకు బంజారాహిల్స్ ఏసీపీకి ఫోన్ చేస్తే రమ్మన్నారని, తనకు చెప్పిన సమయానికి ముందే ఆయన పోలీస్ స్టేషన్ నుంచి వెళ్లిపోయారని చెప్పారు. స్టేషన్‌లో ఉన్న సీఐ తానొక ఎమ్మెల్యే అనే గౌరవం లేకుండా ప్రవర్తించారన్నారు. ఫోన్‌ట్యాపింగ్‌కు సంబంధించి సీఎం, డీజీపీ, ఇంటెలిజెన్స్ ఐజీపైనా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. కాగా, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి బుధవారం బంజారాహిల్స్ పోలీసుస్టేషన్ వద్ద హంగామా సృష్టించారు. తన ఫిర్యాదు తీసుకోవాలని స్టేషన్ నుంచి బయటకు వెళుతున్న ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర వాహనాన్ని అడ్డుకోవడమే కాకుండా దుర్భాషలాడారు. ఈ నేపథ్యంలో విధులకు ఆటంకం కలిగించారని కౌశిక్‌రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే ఎమ్మెల్యే ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించారు.

# సంపాదకీయం

## అదానీ సేవలో ఆ ముగ్గురు

ఒప్పందం ప్రకారం 3,000 మె.వా అదానీ సౌర విద్యుత్ సరఫరాను సెకి గత సెప్టెంబరులో ప్రారంభించాలి. అయితే, అది వాయిదా పడింది. వచ్చే జనవరి నుంచి సరఫరా ప్రారంభమవుతుందని సెకి తెలిపింది. ఆ విద్యుత్ సరఫరా జరగాలంటే, అదానీ ప్లాంట్లలో ఉత్పత్తి ప్రారంభించాలి. ప్రసారం చేసేందుకు పిజిసిఐఎల్ (పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్)తో అవసరమైన ప్రసార సామర్థ్యం కోసం కాంట్రాక్టు చేసుకోవాలి. రాష్ట్రంలో పంపిణీకి అవసరమైన సబ్ స్టేషన్ ఏర్పాటు చేసుకోవాలి. వీటిలో ఏది జరగకపోయినా సరఫరా చేయటానికి వీలుండదు. అదానీ ప్రాజెక్టు వాణిజ్యపరంగా ఉత్పత్తిని ప్రారంభించే తేదీ (సిఒడి) నుండి లభ్యమయ్యే విద్యుత్‌ను తీసుకునేలా డిస్కాములు చూడాలని పవర్ సప్లై అగ్రిమెంట్ (పిఎస్ఎ-ఆర్టికల్ 3.1.1)లో పేర్కొన్నారు. అదేవిధంగా, డిస్కాములు సిఒడి నుండి రాష్ట్ర సరిహద్దుల్లో పిజిసిఐఎల్, ఎపి ట్రాన్స్‌కో అనుసంధానం ఉన్న చోటు నుండి రాష్ట్రంలోకి ఆ విద్యుత్ సరఫరా జరిగేట్లు చూడాలి. ఈ ఏర్పాట్లు ముందుగానే ప్రారంభించి, సిఒడి నాటికి పనిచేసేలా ఉండాలి. ఈ విద్యుత్ ప్రసారం, పంపిణీకి డిస్కాములు తాము చేయించాల్సిన ఏర్పాట్లు చేయించుకుంటే, అదానీ ప్రాజెక్టు సకాలంలో సిఒడి సాధించలేకపోతే, ఆ ఏర్పాట్లు ఆ ప్రాజెక్టు ఉత్పత్తి ప్రారంభించే వరకు నిరుపయోగంగా ఉంటాయి. అయినా, ప్రసార, పంపిణీకి కాంట్రాక్టు చేసిన మేరకు చార్జీలను డిస్కాములు చెల్లించాలి. అదేవిధంగా, అదానీ ప్రాజెక్టు అంగీకరించిన 28 శాతం కెపాసిటీ యుటిలైజేషన్ ఫ్యాక్టర్ (సియుఎఫ్-ఉత్పత్తి సామర్థ్యం వినియోగం) కన్నా తక్కువగా ఉత్పత్తి చేసినా, ఉత్పత్తి తగ్గిన మేరకు ప్రసార, పంపిణీ సామర్థ్యాలలో ఉపయోగించుకోలేని సామర్థ్యానికి కూడా డిస్కాములు చార్జీలు చెల్లించుకోవాల్సి వస్తుంది. అందువల్ల, సిఒడి, ప్రసార, పంపిణీ సామర్థ్యాల లభ్యత ఒకేసారి జరగాలి. అదానీ ప్రాజెక్టు నిర్ణీత గడువులో సిఒడిని సాధించలేకపోతే, డిస్కాములకు జరిమానా చెల్లించాలని షరతు విధించలేదు. సెకికి, అదానీకి మధ్య విద్యుత్ కొనుగోలు ఒప్పందం (పిపిఎ) నిబంధనల ప్రకారం సిఒడి సాధించేందుకు సెకి డిస్కాములకు తెలియజేస్తూ గడువును పొడిగించవచ్చునని పిఎస్ఎలో (ఆర్టికల్ 2.1.4) పేర్కొన్నారు. అంటే, అదానీ ప్రాజెక్టు సిఒడి సాధించే వరకు డిస్కాములు విద్యుత్ సరఫరా కోసం ఎదురు చూడాల్సిందే. నష్టపోవాల్సిందే. 7000 మె.వా. కొనుగోలుకు సెకితో చేసుకున్న ఒప్పందం రాష్ట్ర అవసరాలను తీర్చే విధంగా గాక, అదానీ నెలకొల్పే ప్రాజెక్టుల సామర్థ్యాన్ని వినియోగించుకునేందుకు వీలు కల్పించే రీతిలోనే ఉంది. కేంద్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ (సిఇఆర్‌సి) జారీ చేసిన జిఎన్ఎ రెగ్యులేషన్లు అమలులోకి వచ్చాక 100 శాతం ఐఎస్‌టిఎస్ చార్జీల మినహాయింపు సాధ్యం కాకపోవచ్చునని డిస్కాములు ఆందోళన చెందుతున్నట్లు కమిషన్ దృష్టికి వచ్చిందని, ఈ అంశాన్ని దక్షిణాది విద్యుత్ రెగ్యులేటర్ల వేదిక (ఎసిఆర్ఎఫ్) సమావేశంలో చర్చించి, దానిపై ఒక వర్కింగ్ గ్రూపును ఏర్పాటు చేసినట్లు గత ఆగస్టు 13న ఎపిఈఆర్‌సి రాష్ట్ర ప్రభుత్వానికి, మూడు డిస్కాంలకు రాసిన లేఖలో పేర్కొంది. జనరల్ నెట్‌వర్క్ యాక్సెస్ (జిఎన్ఎ) రెగ్యులేషన్ల ప్రకారం సాధ్యమయ్యే వాటిలో నూరు శాతం మినహాయింపు ఒకటని కమిటీ పేర్కొంది. అంతర్ రాష్ట్ర ప్రసార చార్జీలకు (ఐఎస్‌టిఎస్) నూరు శాతం మినహాయింపు పొందటానికి సెకి బాధ్యత తీసుకొనకపోతే, ఈ మినహాయింపు పొందేందుకు రాష్ట్ర గ్రామీణ వ్యవసాయ విద్యుత్ పంపిణీ కంపెనీ దరఖాస్తు చేసుకోవచ్చునని ఎపిఈఆర్‌సి (ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ కమిషన్) ఆ లేఖలో తనంత తాను సలహా ఇచ్చింది. పిఎస్ఎకి ఎపిఈఆర్‌సి గత ఏప్రిల్ 20న ఆమోదం తెలిపింది. జిఎన్ఎ రెగ్యులేషన్లు అంతకన్నా చాలా కాలం క్రితమే అమలులోకి వచ్చాయి. ఈ అంశాన్ని పరిశీలించకుండానే, మినహాయింపు పొందాల్సిన బాధ్యత ఎవరిదనే దానిపై స్పష్టత లేకుండానే ఎపిఈఆర్‌సి పిఎస్ఎకి ఆమోదం తెలిపి, ఆ తరువాత నాలుగు నెలలకు ఇలా ఉచిత సలహా ఇచ్చింది. అన్ని అంశాలను, పిఎస్ఎను కూడా సమగ్రంగా పరిశీలించి పిపిఎలో, పిఎస్ఎలో సముచిత మార్పులు చేయించటంలో ప్రభుత్వ వైఫల్యంతో పాటు, నియంత్రణ కమిషన్‌గా ఎపిఈఆర్‌సి వైఫల్యం కూడా దీనితో స్పష్టమవుతున్నది. కమిషన్ సలహా చేతులు కాలాక ఆకులు పట్టుకోండనే రీతిలో ఉంది. సెకి టెండరులో ఎంపికైన ఉత్పత్తిదారుకు (అదానీ గ్రూపు) టెండరు వేసిన ఉత్పత్తి సామర్థ్యానికి సమానమైన అదనపు ఉత్పత్తి సామర్థ్యాలను కేటాయించేందుకు కేంద్ర నూతన, పునరుత్పత్తి ఇంధన మంత్రిత్వ శాఖ గ్రీన్ షూ ఆప్షన్ పేరుతో వీలు కల్పిస్తూ చాలా కాలం క్రితమే ప్రకటన చేసింది. దీనికి సంబంధించి అదానీ, సెకీ మధ్య పిపిఎలో ఎలాంటి నిబంధనలు పొందుపర్చారో, వాటి ప్రభావం డిస్కాంలపై ఎలా ఉంటుందో చూడాల్సి ఉంది. అదానీ ప్రాజెక్టు నుండి 7000 మె.వా సౌర విద్యుత్‌ను డిస్కాములకు అవసరమున్నా లేకపోయినా నిబంధనల ప్రకారం కొని తీరాల్సిందే. మిగులు ఉంటే దానిని మార్కెట్లో అమ్ముకోవచ్చునేది ఒక వాదన. మెరిట్ ఆర్డర్ డిస్పాచ్ సూత్రం ప్రకారం అత్యధిక అస్థిర చార్జీలు ఉన్న థర్మల్ విద్యుత్ మిగులుగా తేలుతుంది. సౌర విద్యుత్‌ను మిగులు విద్యుత్‌గా చూపి మార్కెట్లో అమ్ముకొనేందుకు ఆ సూత్రం ప్రకారం వీలుండదు. గ్రామీణ వ్యవసాయ విద్యుత్ పంపిణీ కంపెనీ ద్వారా 7000 మె.వా విద్యుత్‌ను పంపిణీ చేస్తే, రాష్ట్రంలో వ్యవసాయ అవసరాలకు అది సరిపోవచ్చు. అలాంటి ఏర్పాటు వల్ల తలెత్తే ఇబ్బందులు, ప్రస్తుతమున్న మూడు డిస్కాములకు, వాటి వినియోగదారులకు వాటిల్లే నష్టాలను గతంలోనే వివరించాము. ఎపిఈఆర్‌సి పునరుత్పత్తి విద్యుత్ కొనుగోలు బాధ్యత (ఆర్‌పిపిఒ) ఉత్తర్వు కింద నిర్దేశించిన కనీస లక్ష్యానికి మించి సౌర విద్యుత్ వంటి ఆర్ఇని డిస్కాము కొనుగోలు చేస్తే, అదనంగా కొనుగోలు చేసిన విద్యుత్‌కు పునరుత్పత్తి ఇంధన సర్టిఫికెట్లను (ఆర్ఇసి) పొంది, అమ్ముకోవచ్చు. ఆ సరిఫికెట్ల అమ్మకానికి ఉన్న పరిమితులకు తోడు, అలా అమ్ముకొనటం వల్ల వచ్చే ఆదాయం అదానీ సౌర విద్యుత్ వల్ల వాటిల్లే భారీ నష్టాన్ని సర్దుబాటు చేసుకొనేందుకు ఏ మూలకూ చాలదు. పైగా, సౌర విద్యుత్‌ను కొనుగోలు చేయటం రాష్ట్రంలో అవసరాలను తీర్చడానికి తప్ప ఆర్ఇసి సర్టిఫికెట్ల కోసం కాదు. ఆర్‌పిపిఒ కింద డిస్కాములు, ఇతరులు వాటి విద్యుత్ వినియోగంలో కొనాల్సిన కనీస ఆర్ఇని నిర్దేశిస్తూ, ఎనర్జీ కన్సర్వేషన్ చట్టం కింద గతేడాది అక్టోబరు 20న కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. దాని ప్రకారం వివిధ రకాల ఆర్ఇ ని 2024-25లో 29.92 శాతం మేరకు, తరువాత ప్రతి ఏటా ఆ శాతాన్ని పెంచుతూ 2029-30లో 43.33 శాతం మేరకు కొనాలని నిర్దేశించింది. ఎపిఈఆర్‌సి నిర్దేశించిన అధిక శాతాల కన్నా ఇవి ఇంకా చాలా ఎక్కువగా ఉన్నాయి. ఇవి మార్గదర్శకాలు మాత్రమే. అయితే, కమిషన్ నిర్ణయించిన, కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ పేర్కొన్న వాటిలో ఏది ఎక్కువగా ఉంటే ఆ శాతం మేరకు ఆర్ఇ ని డిస్కాంలు కొనాలని ఎపిఈఆర్‌సి ఏకపక్షంగా ఆదేశించింది. ఈ అంశం ప్రస్తావన కూడా లేని రెండు పిటిషన్లలో ఇచ్చిన ఉత్తర్వులలో ఎపిఈఆర్‌సి అలా ఆదేశించింది. ఆర్‌పిపిఒ కింద కనీస లక్ష్యాలను నిర్ణయించే ముందు, కమిషన్ తన ప్రతిపాదనలకు ప్రకటించి, ఆసక్తి గలవారి నుండి అభ్యంతరాలను, సూచనలను ఆహ్వానించి, బహిరంగ విచారణలు జరిపి, ఉత్తర్వులు జారీ చేయటం గత నుండి జరుగుతున్నది. దానికి విరుద్ధంగా, అప్రజాస్వామికంగా, అనవసరంగా అధిక ఆర్ఇ కొనుగోలు వల్ల రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతిని, వాటిల్లే భారీ నష్టాలను పట్టించుకోకుండా ఎపిఈఆర్‌సి ఈ ఆదేశాలు జారీ చేసింది. అదానీ నుండి సెకి ద్వారా 7000 మె.వా సౌర విద్యుత్ కొనుగోలుకు తానిచ్చిన అనుచిత ఆమోదాన్ని సమర్థించుకునేందుకు ఎపిఇఆర్‌సి ఇలా మళ్ళీ అనుచిత ఆదేశాలనిచ్చింది. ఇన్ని అవకతవకలతో, ముడుపుల చెల్లింపుల అభియోగాలతో కూడుకున్న ఈ అక్రమ వ్యవహారంపై విచారణలు జరిపించి, తగు చర్యలు తీసుకోవాలని పార్లమెంటు లోపల, బయట రాజకీయ పార్టీలు, పలువురు మేధావులు పదేపదే డిమాండు చేస్తున్నారు. విచారణ జరిపించేందుకు అనేక అవకాశాలున్నాయి. కాని ఇందులో విచారించాల్సిందేమీ లేదన్నట్లుగా మోదాని ప్రభుత్వం యథావిధిగా మొండిబండగా వ్యవహరిస్తున్నది. ఈ వ్యవహారంలో అదానీకి, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య సంబంధం లేదని బుకాయించటంతో పాటు, ఈ ఒప్పందం చేసుకున్నందుకు తనకు శాలువా కప్పాలని జగన్ అంటున్నారు. ఈ వ్యవహారంపై అధ్యయనం చేయాలంటూ, విచారణ జరిపించాలన్న సహేతుక డిమాండుపై చంద్రబాబు నాయుడు దాటవేత వైఖరి అవలంభిస్తున్నారు. రాజకీయ విభేదాలతో నిమిత్తం లేకుండా, బడా కార్పొరేట్ శక్తులతో పాలక వర్గాల సంబంధాలు పరస్పర స్వార్థ ప్రయోజనాల కోసం ఎంత బలంగా ముడిపడి ఉన్నాయనేది ఈ వ్యవహారం మరోసారి నిర్ధారిస్తున్నది.

# సమసమాజ స్ఫూర్తి ప్రదాత



భారత దేశంలో బడుగు బలహీన వర్గాలకు ఇతర అగ్రవర్ణాలతో సమానంగా అన్ని హక్కులు. పోరాడే అవకాశాలు కల్పించిన ఈ తరం మహనీయుడు సామాన్యులకు నిత్యం చిరస్మరణీయుడైన బి ఆర్ అంబేద్కర్ జన్మదినం, వర్ధంతిని ఎఒక్క రోజుకో పరిమితం చేసుకోవడం కాకుండా ప్రతి రోజు గుర్తుంచుకోవాల్సిన పవిత్రం దినాలు. ఈ నాడు మనం స్వేచ్ఛగా స్వతంత్రంగా ఆలోచించు కోవాడానికి అనువైన పరిస్థితులు కల్పించిన గొప్పతనం కూడా ఆయనదే. రాజ్యాంగంలోని ప్రతి విభాగ రచనలో మిగతా వారి కృషితో పాటు, అంబేద్కర్ ముందుచూపు కనబడుతుంది. ఆయన జీవితంలోని కొన్ని ముఖ్య ఘట్టాలను ఈరోజు మననం చేసికోవడం అంటే మన స్ఫూర్తిదాత జీవితాన్ని మనకు స్ఫూర్తి కలగాలని కోరుకోవడమే తప్ప ఆయనకు మనం చేసేది ఏమి లేదు. భారత రాజ్యాంగ నిర్మాత, విద్యాధికుడు, తత్వవేత్త సంపాదకుడు, విప్లవకారుడు, దార్శనికుడు, చరిత్ర కారుడు, ప్రాసంగికుడు, రచయిత, దళిత జన బాంధవుడు, అర్థ శాస్త్రజ్ఞుడు, స్వతంత్ర భారత తొలి న్యాయ శాఖ అమాత్యులు, న్యాయవాది, బౌద్ధ ధర్మ పునరుద్ధారకుడు, భారతరత్న డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి.. 1881 ఏప్రిల్ 14న నాటి సెంట్రల్ ప్రావిన్సెస్ లో సైనిక స్థావరం ఐన మూమ్ ఊరిలో రాంజీ మలోజి సాక్పాల్, భీమాబాయి దంపతులకు 14వ, చివరి సంతానంగా జన్మించిన భీమ్ రావు, క్రమశిక్షణతో పెరిగి ప్రతిదినం రామాయణ భారత, తుకారాం, మోరోపంత్ ల గీతాలు గానం చేసేవారు. ఆధునిక మహారాష్ట్రలో రత్నగిరి జిల్లాలో అంబావడే పట్టణంలో ఆయన కుటుంబం జీవించినందున, మరాఠీ నేపథ్యాన్ని కలిగి ఉన్నారు. వారి కుటుంబం శాకాహారం తీసుకునేది. మొహర్లు అస్పృశు లుగా, పరిగణింపబడిన కాలంలో, బాల్యం నుండి అంటరాని తనాన్ని ఎదుర్కొని, ఎన్నో అవమానాలకు గురైనారు. 1996లో ప్రాథమిక విద్య, ఏలిఫిస్టన్ హైస్కూల్ లో 1907లో ఎస్ ఎస్ ఎల్ సీ పూర్తి చేశారు 1908లో 16వ ఏటనే రమా బాయ్ తో వివాహం జరిగింది. బరోడా మహారాజు షాయాజీ గాయేక్వాడ్ ద్వారా 25 రూపాయల విద్యార్థి వేతనంతో 1912లో ఏలిఫిస్టన్ కళాశాలలో బిఏ ఉత్తీర్ణులు అయినారు. 1913లో రాజుగారి ఆర్థిక సాయంతో కొలంబియా యూనివర్సిటీలో చేరారు. 2015 లో - ఎం. ఏ, పీహెచ్ డీ సాధించారు. 17 లో తిరిగి వచ్చి మహారాజు మిలిటరీ కార్య దర్శిగా పనిచేశారు. కొల్హాపూర్ మహా రాజు సాహు మహారాజ్ సహాయంతో, "మూక్ నాయక్" పక్ష పత్రిక కు సంపాదకత్వం వహించారు సాహూ మహరాజ్ సాయంతో 1920లో విదేశీ చదువులకు పయనమయ్యారు. 22 లో బారిస్టర్ ఎట్ లాకు ఆహ్వానం అందింది. 27 మార్చి 20న మహద్ చెరువు నీరు స్వీకరించి పోరాటం జరిపారు. 27లో "బహిష్కృత భారతి"" మరాఠీ పక్ష పత్రిక ప్రారంభించారు. 27 డిసెంబర్ 25న "మనుస్మృతి"ని దహనం చేశారు. 1930లో నాగపూర్ ప్రసిద్ధ ఉపన్యాసం గావించారు. 30 నవంబర్ 12న మొదటి రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. 2వ సమావేశంలో దళితులకు ప్రత్యేక నియోజకవర్గాల కేటాయింపు విషయంలో మహాత్మా గాంధీతో తీవ్రంగా విభేదించారు. 32 లో రాంసే మెక్ డొనాల్డ్" కమ్యునల్ అవార్డు" ప్రకటన ద్వారా ప్రత్యేక నియోకవర్గాల ప్రతిపాదన జరిగింది. పూనా ఒప్పందం ద్వారా కమ్యునల్ అవార్డు కన్నా ఎక్కువ స్థానాలు వుమ్మడి నియోజక వర్గాలలో ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. 35 మార్చి 4న రమాబాయ్ మరణించింది. 36లో కుల నిర్మూలన గ్రంథాన్ని రచించారు. 42 జూలై 18న షెడ్యూలు కులాల ఫెడరేషన్ ను స్థాపించారు. 42 నుండి 46 వరకు వైస్రాయి క్యాబినెట్ లో "కార్మిక మంత్రి"గా పని చేశారు 47 ఆగస్టు 3న "న్యాయశాఖ మంత్రి"గా బాధ్యతలు స్వీకరించారు. ఆగస్టు 19న "రాజ్యాంగ రచనా కమిటీ చైర్మన్" గా నియమితులైనారు. 48 ఏప్రిల్ 15న తమ 5వ ఏట బ్రాహ్మణ కుటుంబానికి చెందిన శారదా కబీర్ ను ద్వితీయ వివాహమాడారు. నవంబర్ 26న భారత రాజ్యాంగం ఆమోదం పొందింది. 51 లో న్యాయ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు. 52 లో ముంబాయి శాసన సభ నుండి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 56 అక్టోబర్ 14న నాగపూర్ లో "బౌద్ధ మతం స్వీకరించారు. డిసెంబర్ 6న ఢిల్లీలో పరమపదించారు. అంబేద్కర్ మరాఠీ, హిందీ, ఇంగ్లీష్, గుజరాతీ, పాళీ సంస్కృతం, బెంగాలీ, పర్షియన్, ఫ్రెంచ్, జర్మన్ తదితర భాషలలో ప్రావీణ్యత సాధించడమే కాక పాళీ ఇంగ్లీష్ నిఘంటువు కూడా రాశారు. ఆయనను ఒక వ్యక్తిగా కాక, శక్తిగా, మహెరీద్యమంగా, విద్యావేత్తగా, సాంఘిక సంస్కర్తగా, స్వతంత్ర ప్రతిభకు చిరునామాగా, సాహిత్య వ్యాప్తికి నిరంతర కృషి సల్పి మానవత్వాన్ని, సకల జన సంక్షేమాన్ని కోరిన భారత రత్నంగా, ప్రతి భారతీయుడు పూర్తిగా స్ఫూర్తిని తీసుకోవాల్సి ఉంది.

# ప్రతి పౌరునికి సమన్యాయం జరగాలి

రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ భిన్నత్వ సమ్మేళితమైన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడంలో ప్రముఖ పాత్రలో ఎంతగానో శ్రమించారు. ప్రభుత్వ విధివిధానాలు, శాసనసభల రూపకల్పనతో పాటు కోట్లాది మంది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింభించేలా రాజ్యాంగాన్ని లిఖించారు. కులాలు, విభిన్న మతాలు, రకరకాల కట్టూ బొట్టు ఆచార వ్యవహారాల సంఘటిత భారతావనికి స్వపరిపాలనా రూపకల్పనను రాజ్యాంగ బద్ధం చేశారు. భారత తొలి రాష్ట్రపతి బాబు రాజేంద్ర ప్రసాద్ నేతృత్వంలో డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. రాజ్యాంగాన్ని తయారు చేసుకోవడానికి దేశంలోని సుప్రసిద్ధ నాయకులు, అనుభవజ్ఞులు, విద్యావేత్తలు, న్యాయ కోవిదులు, వివిధ రంగాల ప్రముఖులతో రాజ్యాంగ నిర్మాణ సభను నిర్వహించు కున్నారు. రాజ్యాంగమంటే కేవలం ప్రభుత్వ విధివిధానాలు, శాసన సభల రూపకల్పనే కాదు... కోట్లాది పీడిత ప్రజల ఆశయా లను ప్రతిబింభించాలన్నది బాబా సాహెబ్ ప్రధానాశయం. ఆయన కృషి ఫలితం గానే ప్రపంచం లోనే కొత్తదైన రాజ్యాంగం రూపు దిద్దుకుంది. అందుకనే ప్రపంచం లోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారత రాజ్యాంగం ఉన్నత విలువలు కలిగిందంటూ మన్ననలు పొందింది. అంబేద్కర్ చైర్మన్‌గా, జవహర్‌లాల్ నెహ్రూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, సర్దార్ పటేల్, ఆచార్య జె.బి. కృపలానీ, డా.రాజేంద్ర ప్రసాద్, సరోజినీ నాయుడు, రాజాజీ, వల్లబ్ పంత్, బి.ఆర్. అంబేద్కర్, టంగుటూరి ప్రకాశం పంతులు, పట్టాభి సీతారామయ్య మొదలైన వారు ఈ సభలో సభ్యులు. 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు కష్టించి, రాజ్యాంగ సభ మొదటి సమావేశం 1946, డిసెంబర్ 9తో ప్రారంభించి 11 సార్లు, 165 రోజుల పాటు సమావేశాలు జరగగా, ఇందులో 114 రోజులు రాజ్యాంగం రాత ప్రతిపై వెచ్చించింది. రాజ్యాంగ రాత ప్రతిని తయారుచేసే క్రమంలో రాజ్యాంగ సభ ముందుకు 7,635 సవరణ ప్రతిపాదనలు వచ్చాయి. వీటిలో 2,473 ప్రతిపాదనలను పరిశీలించి, చర్చించి, పరిష్కరించింది. ఏడు దశాబ్దాల కిందట 26నవంబర్ 1949నాడు డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన సర్దార్ వల్లభాయి పటేల్ ప్రతిపాదించి ప్రవేశ పెట్టారు. అందమైన చేతి రాతతో హిందీ, ఇంగ్లీషు ప్రతులను, 24 జనవరి 1950న 284 మంది సభ్యుల సంతకా లతో అమోదించారు. రెండు రోజుల తర్వాత 26 జనవరి 1950నుంచి మన రాజ్యాంగం అమలులోకి వచ్చింది. రాజ్యాంగం అంటే దేశానికి, ప్రజలకు, ప్రభుత్వానికి కరదీపిక లాంటిది. ఆ దీపస్తంభపు వెలుగుల్లో సర్వసత్తాక సౌర్వభౌమాధికార దేశంగా ప్రగతి వైపు అడుగులు వేయాలి. అందుకనే రాజ్యాంగానికి ఆధునిక ప్రజా స్వామ్య చరిత్రలో అంతటి విశిష్టమైన స్థానముంది. రాజ్యాంగ మౌలిక లక్ష్యం... సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందరరికీ అంచించడం. ఈ లక్ష్యము ప్రజల హక్కులకు రూపాన్ని ఇచ్చింది. ప్రజాస్వామ్య సంప్రదాయాలను పరిరక్షిం చేందుకు స్వతంత్ర ప్రతిపత్తి గల, సమర్ధ వంతమైన న్యాయాన్ని ఇవ్వగల వ్యవస్థ రూప కల్పనే రాజ్యాంగం. చట్టము ముందు సమాన పరిగణన, వ్యక్తిగత స్వేచ్ఛ వంటి అంశాల అధ్యయనము ద్వారా బారతీయ న్యాయ వ్యవస్థ పాత్రను బలోపేతము చేయడం జరిగింది. రాజ్యాంగ అమలు ద్వారా పౌర హక్కుల అవగాహనను వివిధ దశల్లో విస్తృత పరిచారు. ప్రాథమిక హక్కులకు పెద్దపీట వేశారు. వీటన్నింటికీ రక్షణ న్యాయ వవస్థ కాబట్టి రాజ్యాంగ ముసాయిదా సంతకాల రోజును జాతీయ న్యాయ దినోత్సవాన్ని జరపడానికి ఎంచుకున్నారు.ప్రభుత్వాలు చట్టాలు ప్రజా వ్యతిరేకముగా ఉన్నా, రాజ్యాంగాన్ని అతిక్రమించేవిగా ఉన్నా, అవి చెల్లవని చెప్పే అధికారము రాజ్యాంగ ధర్మాసనాలకు ఉన్నది .. సుప్రీం కోర్టు ఇచ్చే తీర్పులకు కూడా చట్ట హోదా ఉంటుంది. అయితే కోర్టులలో కేసుల నమోదు రేటు రాను రాను పెరుగుతున్నది. న్యాయమూర్తుల కొరత ఉన్నందున కేసుల పరిష్కారము సత్వరము జరుగక, చాలా కాల వ్యవధి పడుతున్నది. ఒక్క అమాయ కుడికి కూడా అన్యాయము జరగ కూడదన్న సూత్రము న్యాయ వ్యవస్థకు పునాది. అందుకే న్యాయము అందడంలో జాప్యము కారణంగా చాలా మంది కోర్టుల్ని ఆశ్రయించడానికి సందేహిస్తున్నారనేది వాస్తవం. అయితే న్యాయ వాద వృత్తిలో ఉన్న వారంతా చట్టబద్ధముగా సమస్యలను పరిష్కరించు కోవాల్సిందిగా ప్రజల్ని చైతన్య పరచాల్సిన అవసరము ఉన్నది. ఈ మేరకు ప్రజల్లో విశ్వాసము పెంపొందించ గలగాలి. భాదితుల హక్కులను కాపాడటం. తీవ్రమైన నేరాలను నివారించడం, ప్రపంచంలోని శాంతి, భద్రతలకు భంగం వాటిల్లకుండా చేయడానికి ప్రతి ఒక్కరి భాగస్వామ్యయుత కృషి జరగాలి. అప్పుడే న్యాయ పరిరక్షణ సాకారం అవుతుంది.

# తెలంగాణ ఆర్థర్ కాటన్ అలీ నవాజ్ జంగ్ బహదూర్

తెలంగాణ ఆర్థర్ కాటన్‌గా, తెలంగాణ నీటిపారుదల పితామహుడిగానూ, అభివర్ణించ బడిన నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్ తెలంగాణ గర్వించదగిన హైదరాబాదుకు చెందిన గొప్ప ఇంజనీరు. ఆయన 1877, జూలై 11న హైదరాబాదు లోని ఒక మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. 1949 డిసెంబరు 6న హైదరాబాదులో మరణించారు. సెయింట్ జాన్ గ్రామర్ స్కూల్, నైజాం కళాశాలల్లో చదువు కున్నారు. మంచి మార్కులతో చదువులో ప్రతిభ కనబరిచారు. పలు ఉపకార వేతనాలను పొందారు. ఆయన ప్రతిభను గుర్తించిన ఆరో నిజాం ఆయనను చదువుకోవడం లండన్ పంపారు. ఆయన ఇంజనీరింగ్ పూర్తి చేసుకుని తిరిగి వచ్చారు. నిజాం సంస్థానంలో పబ్లిక్ వర్క్స్ శాఖలో ఉద్యోగంలో చేరారు. చీఫ్ ఇంజినరింగ్ సెక్రెటరీ స్థాయికి చేరుకున్నారు. నిజాం ప్రభువు ప్రోత్సాహంతో తన హయంలో ఎన్నో ఇంజనీరింగ్ నిర్మాణాలు చేపట్టారు. ప్రతి పనినీ గమనిస్తూ దగ్గరుండి నిర్మాణాలను త్వరితగతిన పూర్తయ్యేలా చేశారు. ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల, ఉస్మానియా ఆసుపత్రి, యునానీ దవాఖాతా నిర్మాణంలో ఆయన ఇంజనీరింగ్ ప్రతిభ బహిర్గతం అవుతుంది. నాటి హైదరాబాద్ రాజ్యంలో అనేక నీటిపారుదల ప్రాజెక్టులకు రూపకల్పన చేసి, నిర్మింప చేశారు. తెలంగాణ ప్రాంతంలో గోదావరి, మంజీరా నదులపై పలు సాగునీటి ప్రాజెక్టులు, డ్యాములు, హైదరాబాద్, చారిత్రక కట్టణం నిర్మాణాలను ఆయనే డిజైన్ చేశారని చరిత్రకారులు చెపుతారు. ప్రభుత్వాలపై భారం పడకుండా దీర్ఘకాలం రైతులకు ప్రజలకు ఉపయోగకరంగా తక్కువ ఖర్చు, నాణ్యతతో కూడిన సాగునీటి ప్రాజెక్టులు నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్ నిర్మించారు. తెలంగాణ రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్ గౌరవార్థం తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా 2014, జూలై 10న జి.ఓ. నంబరు 18 జారీచేసి, అలీ నవాజ్ జంగ్ బహదూర్ జన్మదినాన్ని తెలంగాణ ఇంజనీర్ల దినోత్సవంగా ప్రకటించి ప్రతి సంవత్సరం అధికారికంగా ఈ దినోత్సవాన్ని నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఏడాదికి లక్షల మంది ఇంజనీర్లు తయారవుతున్నారు. ఆయా విభాగాల్లో శిక్షణ ఇవ్వడానికి పలు యూనివర్సిటీలు సేవలు అందిస్తున్నాయి. తల్లి దండ్రులు తమ పిల్లలు... వైద్యుడు, ఇంజనీరు కావాలని ఆకాంక్షిస్తున్నారు. ఇంతటి ప్రాచుర్యం కలిగిన ఈ విద్య కోసం పోటీ పడి చదువుతున్నారు. ఇంజనీరింగ్ సీట్ల కోసం విద్యార్థులు అహో రాత్రులు కష్టపడు తున్నారు. ఇంజనీరింగ్ విద్య పూర్తికాక ముందే నేడు స్వ, విదేశీ కంపెనీల క్యాంపస్ ఎంపికల పేరుతో



ఉద్యోగాల్లోకి తీసుకుంటున్నారు. వేల నుంచి లక్షల వరకు వేతనాల చెల్లిస్తున్నారు. గతంలో ఎంతో ఆదరణ చూరగొన్న సివిల్ ఇంజనీరింగ్ ప్రభుత్వ రంగంలో అవినీతిలో కూరుకు పోయిందనే ఆరోపణలున్నాయి. ఇదే ప్రయివేటు సెక్టార్‌లో ప్రతిభతో కూడిన కాసుల గల గలల కొలమానంగా మారింది. ప్రభుత్వ ఆధీనంలో అభివృద్ధిలో భాగంగా వేసిన రోడ్లు, కట్టిన భవనాలు, నిర్మించిన చెరువులు, ప్రాజెక్టులు, వేసిన పైపులైన్లు కూలి పోవడం, తెగి పోవడం, పగిలి పోవడం గమనిస్తూనే ఉన్నాం. కారణాలు ఏమైనప్పటికీ నాణ్యతకు ప్రతిభ తోడు కాక పోవడమే అని నిపుణులు అంటున్నారు. నాణ్యతకు రాజకీయం, అవినీతి అడ్డుగా నిలుస్తున్నాయని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఇంజనీరింగ్ రంగంలో రాణించి, తెలంగాణ ఆర్థర్ కాటన్‌గా, తెలంగాణ నీటిపారుదల పితామహుడిగా పేరెన్నిక గన్న నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్ పుట్టిన రోజున జరుపుకునే తెలంగాణ ఇంజనీర్స్ డే సందర్భంగా సృజనాత్మకమైన వృత్తి నైపుణ్యాలతో పరిమితమైన వనరుల తోనే నాణ్యమైన పనులు నిర్వహించి మోక్ష గుండం విశ్వేశ్వరయ్య, సర్ ఆర్థర్ కాటన్, నవాజ్ జంగ్ బహదూర్ వలే ప్రజల మదిలో చిరకాలం నిలిచి పోయేందుకు ప్రతీ ఇంజనీర్ కృషి చేయాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

http://www.agnidharanews.com అగ్నిధార నిజాల నిప్పు కణిక

## జాతీయ పురస్కారాలకు సమతా ఫౌండేషన్ నిర్వాహకులు ఎంపిక...



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** దళిత సాహిత్య అకాడమీ నూఢిల్లీ వారి క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే, భగవాన్ బుద్ధ జాతీయ పురస్కారాలకు పెద్దపల్లి జిల్లా ఎన్టిపిసికి చెందిన సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు , సమత ఫౌండేషన్ నిర్వాహకులు మార్షల్ దుర్గం ప్రమీల – నగేష్ దంపతులు ఎంపికయ్యారు. ఈ మేరకు డిసెంబర్ 8న దేశ రాజధాని న్యూఢిల్లీలో భగవాన్ బుద్ధ, డాక్టర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే పురస్కారాల ప్రధానోత్సవం జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దళిత సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ఎస్ పి సుమనాక్షర్, డాక్టర్ జై సుమనాక్షర్ లు హాజరై దేశంలో వివిధ రంగాలలో సేవలందించిన వారికి అవార్డులు ప్రధానం చేయనున్నట్లు దళిత సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జితేందర్ మను గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## తెలంగాణ ఉద్యమ కారుడు దేవి చంద్రయ్య కుటుంబాన్ని పరామర్శ



**మృతుని కుటుంబానికి 25 కిలోల బియ్యం ఆర్థిక సహాయం**

**అగ్నిధార న్యూస్,( రామగుండం):** కన్నాల గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు దేవి చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని గురువారం నాడు కన్నాల మాజీ ఉప సర్పంచ్ పుట్ట రంజిత్ పరామర్శించి 25 కిలోల బియ్యం ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఆఫ్ ఇండియా పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ దేవి. లక్ష్మీనరసయ్య ... కాసర్ల రాజేశ్వరి పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబానికి 25 కిలోల బియ్యం సాయం



**అగ్ని ధారా న్యూస్,( రామగుండం):** అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఐసిఐ గోదావరిఖని శిల్పుల సభ్యులు భూక్యా ప్రవీణ్ నాయక్ సౌజన్యంతో నిరుపేద కుటుంబానికి చెందిన ఇటుకల స్వరూప కు 25 కిలోల బియ్యము ఐసిఐ గోదావరిఖని శిల్పుల ప్రధాన కార్యదర్శి డాక్టర్ దేవి లక్ష్మీ నరసయ్య చేతుల మీదుగా అందజేశారు..ఐ సి ఐ సోషల్ సర్వీస్ లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేయడం జరిగిందని ఐసిఐ సభ్యుల సంస్థ అధ్యక్షులు రమేష్ అబ్బ తెలిపారు..... భూక్య ప్రవీణ్ కి ఇటికల స్వరూప కుటుంబం తెలియకున్న కూడా డాక్టర్ దేవి లక్ష్మీ నరసయ్య సూచన మేరకు వారు ఎవరో తెలియకుండా నిరుపేద కుటుంబానికి సహాయం చేసినందుకు వారి కుటుంబ సభ్యులు భూక్య ప్రవీణ్ నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు...

## జిడికె వన్ సి.ఎస్.పి లో కార్మికుల కు ప్రమోషన్ లెటర్ లు అందజేసిన అధికారులు.



**అగ్ని ధార న్యూస్,( రామగుండం) :** సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికే వన్ సి.ఎస్.పి లో పని చేస్తున్న కార్మికుల కు సి.ఎస్.పి వన్ అధికారులు ప్రమోషన్ లెటర్ లు అందజేశారు. కన్వేయర్ ఆపరేటర్ , హెల్పర్ లు గా శంకర్, నరేష్, రవి లకు ప్రమోషన్ లెటర్ లు ఇవ్వడం జరిగింది. గురువారం జరిగిన ఈ కార్యక్రమం లో హెచ్.ఓ.డి దాసరి శ్రీనివాస్, ఎస్.ఇ బి. హరీష్ కుమార్, ఏఐటియుసి డిపార్ట్మెంట్ కార్యదర్శి బండి మల్లేశ్, నాయకులు ఎస్.వెంకట్ రెడ్డి, బుడిమె సమ్మయ్య, సీనియర్ అసిస్టెంట్ నరేందర్, ఛార్జ్ హ్యాండ్ రఘుపతి, ఎలక్ట్రికల్ ఫోర్ మెన్ రాజేశ్వరరావు , మెకానికల్ ఫోర్ మెన్ బాబులాల్, యాక్టింగ్ ఛార్జ్ హ్యాండ్ బి.సమ్మయ్య, కెమిస్ట్ శ్రీనివాస్ మరియు కార్మికులు, మహిళ కార్మికులు పాల్గొన్నారు.

## జిల్లా యువజన కాంగ్రెస్ ఉపధ్యక్షుడి గా మావిళ్ళపల్లి వంశీ



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికలలో నాగర్ కర్నూల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా మావిళ్ళ పల్లి వంశీ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ, నన్ను గెలిపించిన ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ మిత్రులకు నా గురువులైన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆహ్వాన కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే వంశీచందర్ రెడ్డి కి కల్వకుర్తి ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణరెడ్డి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# అక్రమ అరెస్టుపై మండిపడ్డ మాజీ మంత్రి

**అగ్నిధారన్యూస్:ఎండపల్లి :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధుల అక్రమ అరెస్ట్ లను ఖండించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జిల్లా పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు , మాజీ జడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్ మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం లో పోలీస్ రాజ్యాంగం నడుస్తుంది..కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా, మౌలిక సదుపాయల కల్పన..మంచి పరిపాలన అందించారని గుర్తు చేశారు..ఫ్రెండ్లీ పోలీస్ విధానంతో స్నేహపూర్వక వాతావరణం వుండేదాని... కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు పోలీస్ లను అడ్డం పెట్టుకొని..అక్రమ అరెస్ట్ లు... చేస్తుందన్నారు..

ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి విషయంలో ఫిర్యాదు చేయడానికి వస్తే తనమీదే కేసుపెట్టి... రేవంత్ రెడ్డి కనుసన్నల్లో అక్రమ అరెస్టులు జరుగుతున్నాయన్నారు...మాజీ మంత్రులు హరీష్ రావు, అక్రమ కేసులు, కేటీఆర్ పై రాజకీయ కక్ష తోనే కేసులు పెట్టాలని మండి పడ్డారు...ప్రధాన ప్రతిపక్షం గా ఉండి 420 హామీలు నెరవేర్చాలని అడగటం తప్పా అని రేవంత్ రెడ్డి సర్కారు ను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రశ్నించారు...గురుకుల పాఠశాల విద్యార్థుల భోజనం విషయంలో విద్యార్థులు ఆందోళన చేస్తే.. దీని వెనుక బిఆర్ఎస్ హస్తం ఉందనడం విడ్డూరంగా ఉందన్నారు ..విద్యార్థుల సమస్యపై గురుకుల పాఠశాలలకు వెలితే అక్రమ అరెస్ట్ లు... ప్రజల ద్వారా ఎన్నుకున్న ప్రభుత్వం ప్రజలకు జవాబుదారితనం ఉండాలన్నారు..!రైతురుణమాఫీ, రైతు భరోసా గురించి రైతులు,గు రుకుల విద్యార్థులు ప్ర శ్నిస్తున్నారని...మంచి పరిపాలన అందించి.. ఇచ్చిన హామీలు నె రవేర్చాలని ... అక్రమ అరెస్ట్ లను తీవ్రంగా ఖండించారు...ఈ కార్యక్రమంలో లోక బాపురెడ్డి,హరిచరణ్ రావు, గోస్కుల జల ంధర్, మాధవరావు, వొల్లెం మల్లేశం, గంగారెడ్డి పాల్గొన్నారు..



## సింగరేణి లో సమస్యలను పరిష్కరించండి



**ఏఐటీయుసి అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య.**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** సింగరేణి లో కార్మికుల ముఖ్యమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం పెద్దపల్లి లో జరిగిన యువ వికాస బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేయడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. ముఖ్యంగా సింగరేణి లో కార్మికులు పదవి విరమణ చేసిన అనంతరం తన శేష జీవితాన్ని ప్రశాంతంగా గడిపేందుకు ఉండేందుకు నివాస యోగ్యమైన ఇల్లు లేదని వారు ఇల్లు లేక అనేక అవస్తలు పడుతున్నారని, వారు సర్వీస్ నుండి పదవి విరమణ కాకముందే ప్రతి ఉద్యోగికి 250 చదరపు గజాల ఇంటి స్థలం ఇవ్వడం తో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు 30లక్షల రూపాయల వరకు వడ్డీ లేని రుణం మంజూరు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సింగరేణి యాజమాన్యం కు ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోరారు. అదే విధంగా గోదావరిఖని లో సింగరేణి ఆర్థిక సహకారంతో 500 కోట్ల రూపాయల తో నిర్మించిన మెడికల్ కాలేజీ లో సింగరేణి ఉద్యోగుల పిల్లలకు 5 గురికె మెడికల్ కోర్సుల్లో ప్రవేశం కల్పించారని, కనుక కనీసం 25 మంది కి మెడికల్ కాలేజీ లో సింగరేణి ఉద్యోగుల పిల్లలకు అడ్మిషన్లు పెంచి ఇవ్వాలని ఆయన కోరారు. అదేవిధంగా సింగరేణి లో కార్మికుల అలవెన్సుల పై ఆదాయపు పన్ను రికవరి కావడం వల్ల వారు చాలా ఆర్థికంగా నష్టపోతున్నారని, కోల్ ఇండియా లో కార్మికుల కు, అధికారులకు, సింగరేణి లో అధికారులకు యాజమాన్యమే పెర్క్స్ పై ఆదాయపు పన్ను చెల్లిస్తున్నారని, కనుక సింగరేణి లో కార్మికుల పెర్క్స్ పై ఆదాయపు పన్ను ను యాజమాన్యం చెల్లించే విధంగా ప్రభుత్వం ద్వారా యాజమాన్యం కు తగిన ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రం, ముస్కె సమ్మయ్య, శ్రీ రాంపూర్ బ్రాంచి కార్యదర్శి బాజి సైదా, సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి అక్బర్ అలీ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని మహిళలకు చీర బొట్టుతో ఆహ్వానం



**చారి ట్రబుల్ ట్రస్టు సభ్యులు డాక్టర్ ఉప్పల అఖిల్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో మరియు తండాలలో ,ఉప్పల వెంకటేష్ చిన్న కుమారుడు డాక్టర్ అనిల్ – డాక్టర్ భావన గారి వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల డిసెంబర్ ఆదివారం 8వ తేదీన ఉదయం 11 గంటలకి తలకొండపల్లి చౌరస్తాలో రిసెప్షన్ ని ఏర్పాటు చేయడం జరిగింది. తలకొండపల్లి మండలం పెద్దూరు తండా మహిళలకు రిసెప్షన్ కోసం తలకొండపల్లి మహిళలకు ఉప్పల వెంకటేష్ తమ కుటుంబ సభ్యులు డాక్టర్ ఉప్పల అఖిలతో కలిసి చీరను,బొట్టును పెట్టీ మహిళలకు అందజేసి రిసెప్షన్ కు ఆహ్వానించడం జరిగింది.

## గుర్తింపు లేని హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలి అని కలెక్టర్ కి వినతి



**తెలంగాణ ప్రైవేట్ హాస్పిటల్ సంఘం అధ్యక్షుడు శశి కుమార్ గౌడ్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** నాగర్ కర్నూల్ జిల్లా లోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్ ని జిల్లాలోని పలు పర్మిషన్ లేని ప్రైవేట్ హాస్పిటల్ లపై గవర్నమెంట్ హాస్పిటల్ లో జరుగుతున్న అవకతోకలపై కలెక్టర్ కి వివరించడం జరిగింది

ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బాధగోని నాగార్జున గౌడ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురికి నూతన బాధ్యతలు

**తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్విని**

**పెద్దపల్లి జిల్లా యూత్ అధ్యక్షులు గా బొంకురి అవినాష్**

**నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా నజీముద్దీన్**

**కార్పొరేషన్ యూత్ అధ్యక్షులుగా కౌటం సతీష్**

**అంతర్గాం మండల్ యూత్ అధ్యక్షులుగా దొరిశెట్టి శ్యామ్ సుందర్**

**పాలకుర్తి మండల యూత్ అధ్యక్షులుగా వాసుదేవరావు**

**జిల్లా ప్రధాన కార్యదర్శులుగా ముచ్చుకుర్తి రమేష్, నల్లాల జ్యోతి,అడప సాయికిరణ్ లు**

**నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులుగా ఓల్లపు సాయి**

**రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్**



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):-** పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీలో ఎన్నిక ప్రక్రియలో క పలువురికి నూతన సభ్యులను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ఎంపిక చేశారు. పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా యం డీ నజీముద్దీన్ , రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడిగా కౌటం సతీష్, నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ గా ఒల్లేపు సాయి కుమార్, అంతర్గాం మండల అధ్యక్షుడిగా శ్యాం కుమార్, పాలకుర్తి మండల అధ్యక్షుడిగా వాసు దేవ, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్విని, జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా ఏరికి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శులుగా ముచ్చుకుర్తి రమేష్, నల్లాల జ్యోతి ,అడపా సాయికిరణ్ వీరిని ఎన్నికల్లో ఎన్నుకోబడ్డారు. వీరిని రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్న శాలువతో సత్కరించడం జరిగింది. అనంతరంఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ బలోపేతనం చేయాలని ఆదేశించడం జరిగింది.కార్పొరేషన్ లో మండలాలలో యూత్ కాంగ్రెస్ కమిటీలు వేసి పటిష్టం చేయాలని సూచించడం జరిగింది. ఎంపిక కాబడిన అభ్యర్థులు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ పదవులకు మమ్మల్ని ఎన్నుకున్న యూత్ కార్యకర్తలకి, సహకరించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకి, వివిధ సంఘాల నాయకులకి, పేరుపేరునా ప్రతి ఒక్కరికి గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు,,

# ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటు

### జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** : కల్వకుర్తి పట్టణంలోని బిజెపి కార్యాలయంలో నియోజకవర్గ బిజెపి ముఖ్య నాయకుల సమావేశం జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లో జు ఆచారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. పార్టీ సీనియర్ నాయకులు మాజీ జాతీయ బి సి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండానే.. ప్రజాధనంతో ప్రభుత్వ సంబురాలు చేసుకుంటోంది.వంద రోజుల్లో గ్యారంటీలు పూర్తిచేస్తామని, సంవత్సర కాలంలో హామీలు అమలు చేస్తామని చెప్పింది. కాని, ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోలేదు. కాంగ్రెస్ వైఫల్యాలపై బిజెపి ఆధ్వర్యంలో ఛార్జ్ షీట్ విడుదల చేశాం.ఏడాది పాలనలో ఇచ్చిన హామీలు, గ్యారంటీలపై కాంగ్రెస్ నాయకులు స్పందించాలి. నరేంద్ర మోదీ గారి పదేళ్ల పాలనపై చర్చించాలని రేవంత్ రెడ్డి అంటున్నరు. ఈ విషయంపై ఎక్కడైనా చర్చించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను, ప్రజలకు జరిగిన అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తాం.కాంగ్రెస్ హామీలు వైఫల్యాలపై ఇవాళ్టి నుంచి రాష్ట్రంలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఛార్జ్ షీట్ విడుదల చేస్తాం. బైక్ యాత్రలు నిర్వహిస్తాం.ప్రజాక్షేత్రంలో రేవంత్ ప్రభుత్వం చేసిన తప్పులను ఎండగడుతాం.కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో మూటగట్టుకున్న పాపాలను.. కాంగ్రెస్ సర్కారు కేవలం ఒక్క ఏడాదిలోనే మూటగట్టుకుంది తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఏడాది పాలన గడిచినా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేని అసమర్థ ప్రభుత్వం.కేంద్ర ప్రభుత్వ నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తోంది.తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తాం

వంద రోజుల్లో గ్యారంటీలు పూర్తిచేస్తామని, సంవత్సర కాలంలో హామీలు అమలు చేస్తామని చెప్పింది. కాని, ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోలేదు. ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను, ప్రజలకు జరిగిన అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తాం.అబద్ధాల మాటలకు కాంగ్రెస్ పార్టీ కేరాఫ్.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని అంశాల్లో విఫలమయ్యారు. సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ యేన్నం శేఖర్ రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్ ,మాజీ జడ్పీటీసీ కండె హరి ప్రసాద్, తాలూకా లోని ముఖ్యమైన నాయకులు గోరటి నరసింహ, బండల రామచంద్రారెడ్డి, దండు శ్రీనివాసులు, పెద్దయ్య యాదవ్, బోడ నరసింహ, సురేందర్ గౌడ్, శ్రీకాంత్ సింగ్, మన్య నాయక్, బాలస్వామి, అమన్ గల్ మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# లంబాడి హక్కుల కోసం నిరంతరం పాటుపడాలి




### పుడ్ కమిషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి
### మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** : లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బుధవారం బాధ్యతలు చేపట్టిన జర్పుల దశరథ్ నాయక్ కు కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తో పాటు గిరిజన సంఘాలు ఘనంగా సన్మానించాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దశరథ్ నాయక్ జాతి కోసం చేస్తున్న నిరంతర పోరాటానికి సరైన ఫలితం లభించిందని తెలిపారు. దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో గిరిజన జాతి మరింత అభివృద్ధి వైపు పయనిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని గిరిజన నాయకులు పూలమాల శాలువాతో సన్మానించి మిఠాయిలు పంచుకొని ఆనంద వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సేవ్య నాయక్, మాజీ సర్పంచ్లు హరిచంద్ నాయక్, శంకర్ నాయక్, సులోచన సాయిలు, మాజీ ఎంపిటిసి ప్రియా రమేష్, రైతు కోఆర్డినేటర్ వీరయ్య, నాయకులు బాలకృష్ణ, శంకర్, నరసింహ, పాండు, కృష్ణయ్య, గణేష్, రాజు, బీమన్, శ్రీను, సాయి, గౌడ్, రమేష్, లక్ష్మయ్య, గోపాల్, జైపాల్, జంగయ్య, యాదయ్య, చందు, శ్రీకాంత్, అంజి, జగన్, కుమార్ రాజు బన్సీ వినోద్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో వీడియో గ్రాఫర్లకు నూతన కెమెరాలపై అవగాహన సదస్సు,



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** : పెద్దపల్లి జిల్లా, రామగుండం, ఎన్టిపిసి ,ఎఫ్ సిఐ, అంతర్గాం ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్లు సంయుక్తంగా ప్యూజి ఫిల్మ్ కంపనీ ఆధ్వర్యంలో స్థానిక అయాన్ష్ (సాయి లీల) బ్యాంకెట్ హాల్లో ఆర్ట్ ఆఫ్ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫోటో వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ప్యూజి ఫిల్మ్ కంపనీ మెంటర్ ఎస్.కె హుస్సేన్ నూతన కెమెరాలు, బిజినెస్ డెవలప్మెంట్ పై అవగాహన కల్పించారు. అనంతరం మోడల్ తో ఫోటో షూట్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి,పెద్దపల్లి జిల్లా ఫోటో %డ% వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుపోగుల విజయ్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఇర్ఫాన్,ఉమ్మడి వరంగల్ జిల్లా %డ% ఉమ్మడి కరీంనగర్ కుటుంబ భరోసా ఇంచార్జి సూరి బాబు ,రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల ఉదయ్ జిల్లా సలహాదారులు మోదంపల్లి రామస్వామి, రామగుండం అసోసియేషన్ కమిటీ సభ్యులు అర్జునపల్లి రాజు,గుమ్ములనవీన్,మెండె శంకర్, ప్యూజి ఫిలిం కంపెనీ ప్రతినిధులు సత్య, రూపేష్ ,కళ్యాణ్ లతోపాటు సుమారు 150 మంది ఫోటో వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.


# మండలంలోని మహిళలకు చీర బొట్టుతో విందుకు ఆహ్వానం

### చారి ట్రబల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** : తలకొండపల్లి మండల కేంద్రంలో ఉప్పల వెంకటేష్ చిన్న కుమారుడు డాక్టర్ అనిల్ – డాక్టర్ భావన వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల డిసెంబర్ ఆదివారం 8వ తేదీన ఉదయం 11 గంటలకి తలకొండపల్లి చౌరస్తాలో రిసెప్షన్ ని ఏర్పాటు చేయడం జరిగింది.తలకొండపల్లి మండలం పెద్దూరు తండా మహిళలకు రిసెప్షన్ కోసం తలకొండపల్లి మహిళలకు ఉప్పల వెంకటేష్ తమ కుటుంబ సభ్యులతో కలిసి చీరను,బొట్టును పెట్టీ మహిళలకు అందజేసి రిసెప్షన్ కు ఆహ్వానించడం జరిగింది.

# కన్వెన్షన్ హాల్ ఫంక్షన్ హాల్ ప్రారంబించిన ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** : తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామంలో ఆర్ సి ఏసీ కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని ప్రారంభించడం జరిగింది .ఈ కార్యక్రమంలో , పి సి సి సభ్యులు శ్రీనివాస్ గౌడ్ , తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కిసాన్ సెల్ నాయకులు మోహన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు యట నరసింహ, ఆమనగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంజయ్య గుప్తా, ఆమనగల్ వ్యవసాయ కమిటీ మార్కెట్ డైరెక్టర్ ఎండి అజీమ్, మాజీ ఎంపీపీ రఘురాం, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆరిఫ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డేవిడ్ కృష్ణ, నరసింహ, యాదగిరి ,వెల్జాల్ గ్రామం మాజీ ఉప సర్పంచ్ శేఖర్ , నరసింహ, యాదయ్య, రవీందర్, వెంకటయ్య, సురేష్, మరియు తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తికి ఆర్థిక సహాయం



తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** : తలకొండపల్లి మండలం పాత కోట తండ గ్రామానికి చెందిన కాటావత్ శీను అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న డోకూరి ప్రభాకర్ రెడ్డి వ్యక్తిని పరామర్శించి మెరుగైన వైద్యం తీసుకోవాలని ఖర్చులకు 5000 రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, జూలపల్లి గ్రామం మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి , కరుణాకర్ రెడ్డి , పాతకోట తండా గ్రామానికి చెందిన దేశ్ నాయక్ , మరియు తదితరుల పాల్గొన్నారు.

# డిసెంబర్.7న ఆటో,క్యాబ్ తలపెట్టిన బంద్ ను విజయవంతం చేయండి




**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** గురువారం రోజునఐఎఫ్ టీయు ఆధ్వర్యంలో గోదావరిఖని బస్టాండ్ సమీపంలో ఆటో స్టాండ్ వద్ద డిసెంబర్ 7న ఆటో, క్యాబ్ డ్రైవర్లు బందులో పాల్గొనాలని కోరుతూ ప్రచారంలో భాగంగా కరపత్రాలను విడుదల చేసిన మోటార్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ నరేష్. మాట్లాడుతూ..రవాణా రంగంలో పనిచేస్తున్న డ్రైవర్లకు ఉద్యోగ భద్రత లేదని. ఉపాధి గ్యారెంటీ లేదని. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికై ఆటోల, క్యాబ్ డ్రైవర్ కార్మికులు ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. కరోనా కాలంలో ఆటో ,క్యాబ్ కార్మికుల కుటుంబాలకు పరిస్థితి మరింత దయనీయంగా మారిందని. పట్టణాలను వదిలి గ్రామీణ ప్రాంతాలకు తరలి వెళ్లారన్నారు. మూడు సంవత్సరాలు కరోనా కాలంలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులలో కుటుంబాలను పోషించుకున్నారని. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వం 2019 లో మోటార్ వాహన చట్టం తెచ్చి మోటార్ కార్మికులను మరింత ప్రమాదంలో నెట్టిందన్నారు.

రవాణా కార్మికులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని పని చేస్తున్నారని. వీరికి సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు మరియుకాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో, క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి ?12,000. ఇస్తామని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రకటించిందని. అధికారాన్ని చేపట్టిన సంవత్సర కాలంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదనారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తో ఆటో, క్యాబ్ డ్రైవర్లకు జీవనోపాధిని కోల్పోయిందన్నారు. తమ కుటుంబాలను పోషించుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ప్రభుత్వం సంవత్సరానికి 12000. ఇస్తామన్న హామీతో పాటు ఉచిత బస్సు పథకం తో నష్టపోతున్న ఆటో ,క్యాబ్ డ్రైవర్లను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే ఆటో, క్యాబ్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆటో,క్యాబ్. మోటర్ కార్మిక సంఘాల జే ఏ సి ఇచ్చిన బందు పిలుపులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు జిల్లా నాయకులు మల్యాల దుర్గయ్య, ఎడ్ల రవికుమార్, ఎం కొమరయ్య, ఆటో డ్రైవర్లు మల్లేశం, మేకల సతీష్, సమ్మయ్య ,కే సంపత్,టీ భూమయ్య, ఎం సుధాకర్ రెడ్డి, కే కోటి,బాబు,బాలరాజు, శ్రావణ్, తిరుపతి,సారయ్య, రమేష్.తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల దాడితో ఉపాధ్యాయుడుమృతి

### సభ్య సమాజం తలదించుకునేలా విద్యార్థుల ప్రవర్తన
### ఎటు పోతోంది నేటి యువత!
### ఆవుల రాజేష్ యాదవ్ టి పి టి ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు.



**అగ్నిదారన్యూస్ గోదావరిఖని** : రాయచోటి లోని కొత్తపల్లి జెడ్ పి హెచ్ ఎస్ ఉర్దూ మీడియం పాఠశాలలో విద్యార్థుల మధ్య జరుగుతున్న ఘర్షణ ఆపిన ఉపాధ్యాయుడు.ఇద్దరు అన్నదమ్ములు మరొక విద్యార్థి కలిసి ఇతర విద్యార్థుల మీద దౌర్జన్యం చేసిన సందర్భంలో వారిని అడ్డుకున్న ఉపాధ్యాయుడిని ఒక్కసారిగా ఉపాధ్యాయుడి పై ఆ ముగ్గురు పిడిగుద్దులతో చెస్ట్ మీద , ముఖం మీద దాడికి పాల్పడటంతో కళ్ళద్దాలు కూడా విరిగిపోయిన పరిస్థితులలో మిగిలిన విద్యార్థులు విడిపించగా తీవ్ర ఆవేదనలో ఒక్కసారి గాకుప్పకూలిపోయిన ఉపాధ్యాయుడు.వెంటనే ఆసుపత్రిలో చేర్చిన తోటి ఉపాధ్యాయులు.కాసేపటికే ప్రాణాలు కోల్పోయిన హృదయ విషాదకర, విచారకరమైన ఈ సంఘటనను ఏ విధంగా అర్థం చేసుకోవాలో ఉపాధ్యాయ సమాజం విశ్లేసించుకోవాలి. ఈ సంఘటనపై తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆవుల రాజేష్ యాదవ్ మాట్లాడుతూ... ఇలాంటి సంఘటనలు మన మరలా పునరావతం కాకుండా చూసుకోవాలని ఉపాధ్యాయులకు రక్షణలో భాగంగా ఒక జీవోను విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు ఇలాంటి సంఘటనలు జరగడం చాలా దురదృష్టకరమని సభ్య సమాజం తలదించుకునేలా ప్రవర్తించిన విద్యార్థుల పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ మృతి చెందిన ఉపాధ్యాయ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని పెద్దపల్లి జిల్లా పక్షాన తెలియజేస్తూ వారికి వారి కుటుంబ సభ్యులకు మనోధర్యాన్ని ఇవ్వాలని ఆ భగవంతుని వేడుకున్నాను ప్రతి ఒక్క తల్లిదండ్రులు వారి పిల్లల మానసిక స్థితిపై దృష్టి సారించాలని పిల్లల భవిష్యత్తును నాశనం చేసుకోకుండా తల్లిదండ్రులు చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# మంత్రి చొరవతో మంథనికి వరాల జల్లు

### - యువ వికాసం సభ సక్సెస్ పట్ల ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులకు ప్రత్యేక కృతజ్ఞతలు

### - మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**అగ్నిధార న్యూస్ మంథని :** ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో మంథని ప్రాంత అభివృద్ధికి నిధులు వరదలా వస్తున్నాయని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా మంథని సహకార సంఘం కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా పెద్దపల్లిలో నిర్వహించిన యువ వికాసం సీఎం సభ సక్సెస్ కావడం పట్ల ప్రజలు, యువకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు పిలుపు మేరకు యువ వికాసం సభకు ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, యువకులను తరలించేందుకు కొద్ది రోజుల ముందు నుంచే శ్రీపాద ట్రస్టు చైర్మన్ దుద్దిళ్ళ శ్రీనుబాబు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కఠోరంగా శ్రమించారన్నారు. మంథని నియోజకవర్గం నుండి వేలాది మందిని తరలించడంతో సీఎం సభ గ్రాండ్ సక్సెస్ అయ్యిందని అన్నారు. అంతేగాకుండా మంథని, గోదావరి నది వద్ద హై లెవల్ వంతెన నిర్మాణానికి రూ.125కోట్లు, మంథని శివకిరణ్ గార్డెన్ మీదుగా గంగాపురి వరకు శ్రీపాద మార్గ్ బైపాస్ రోడ్డు నిర్మాణానికి రూ.162కోట్లు, ఎక్లాస్ పూర్ నుండి ఖమ్మంపల్లి వరకు రోడ్డు వెడల్పుకు రూ.11.90కోట్లు, మంథని ప్రభుత్వ ఆస్పత్రిని 100పడకల ఆస్పత్రిగా అప్ గ్రేడ్ కు రూ.22.50కోట్లు, గుంజపడుగులో 30పడకల ఆస్పత్రికి రూ.24.5కోట్లు, పలు గ్రామాల్లో సబ్ స్టేషన్ల నిర్మాణానికి, తదితర పనులకు భారీగా నిధులు కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబులకు ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.గం చేసుకోవాలని సూచించడం జరిగింది.ఉపాధ్యాయులు కొరత వునందున హెచ్ బి టి ఉపాధ్యాయులను నియమించుకోవాలని ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమములో మండల విద్యాధికారి అంజయ్య ప్రిన్సిపాల్ పాపారావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# పెద్దపల్లి సభతో ప్రజలకు ఒరిగిందేమీ లేదు



### - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

**అగ్నిధార న్యూస్ మంథని :** పెద్దపల్లి సభ చీకటి దినమని నిరూపణ అయిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆక్షేపించారు. గురువారం తన స్వగృహం రాజగృహలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్దపల్లి సభకు యువ వికాస అనే పేరు పెట్టారని దానితో యువతకు ఒరిగింది ఏమీ లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ డబ్బులు ఇచ్చి ప్రజలను సభకు తరలించారు. మంథని ఎమ్మెల్యే డి. శ్రీధర్ బాబు పెద్దపల్లి సభకు వంద కోట్లు ఖర్చు పెట్టారని అన్నారు. శ్రీధర్ బాబు సీఎం రేవంత్ రెడ్డిని ఎప్పుడు ఆ పదవి నుంచి తప్పించాలని ఎదురుచూస్తున్నాడని ఘాటుగా విమర్శించారు. 6 గ్యారంటీలు అమలు చేయకుండా చిన్న చిన్న పనులు చేసి అంత పెద్ద సభ నిర్వహించడం అవసరమా అని ప్రశ్నించారు. పెద్దపల్లి సభకు స్కూల్ బస్సులు తరలించడంతో పిల్లలు బడి మానేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. బహిరంగ సభ సందర్భంగా ప్రయాణికుల బస్సులను దారి మళ్లించి వేయ ప్రయాసలకు గురి చేశారని విమర్శించారు. రూటు మార్చి ప్రజలను ఏం మార్చారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని విరుచుకుపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన విధానంలో మార్పు రావాలని, పాలనపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. మంథనిలో సాఫ్ట్వేర్ కంపెనీల ఏర్పాటు పేరుతో చీకటి ఒప్పందాలు, లావాదేవీలు నడిచాయని ఆరోపించారు. రేవంత్ రెడ్డి పెద్దపల్లి బహిరంగ సభకు వస్తున్నారని భూకంపం వచ్చిందని హేళన చేశారు.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీఎంపి సోయం బాపురావు

**హైదరాబాద్ :** గాంధీ భవన్లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాపురావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్ పార్టీలోకి ఆహ్వానించారు. మహేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజా స్వామ్య బద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనను పూర్తి చేసుకుంది. ఏడాది పాలనలో ఇచ్చిన హామీలను నెరవేర్చాం. అర్హులకు ఇళ్లు అందడమే ఇందిరమ్మ ఇళ్ల లక్ష్యం. పార్టీ ఫిరాయింపులకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం. గతంలో బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ నేతల్ని బెదిరింపులకు గురి చేసి పార్టీ ఫిరాయింపులకు పాల్పడింది. కొంతమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ తో టచ్ లో ఉన్నారు. కొంతమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం వుందని అన్నారు. బాపు రావు మాట్లాడుతూ బీజేపీ కి రాజీనామా చేసి మహేష్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి మీద నమ్మకంతో కాంగ్రెస్ లో చేరుతున్నా. సీఎం రేవంత్ రెడ్డి అద్భుతమైన పాలన అందిస్తున్నా రు. అన్ని మతాలకు నాకు సమానం.గతంలో చేసిన వ్యాఖ్యలు ఆవేశ పూరితంగా చేసినవి. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు.

# మేడారంలో ఏం జరుగుతోంది... వరుస సంఘటనలతో భయం..భయం



**వరంగల్ :** వరుసగా పూజారులు చనిపోయారు. నెలల వ్యవధిలోనే ప్రాణాలు విడిచారు. దాన్ని మర్చిపోకముందే హోరుమంటూ సుడిగాలి వచ్చింది. వేలాది వృక్షాలను నేల మట్టం చేసింది. ఇది జరిగిన కొద్ది రోజులకే భూకంపం వచ్చింది. వీటన్నింటికీ మేడారం, దాని చుట్టుపక్కల ప్రాంతాలు కేంద్రం కావడం కలకలం రేపుతోంది. చూస్తుంటే ప్రకృతి ఏదో మనకు చెప్పాలని చూస్తోంది.ఒక ఘటన జరిగితే ఈ యాదృచ్ఛికమంటాం.. మరోసారి జరిగితే దురదృష్టం అంటాం. ఇంకోసారి జరిగితే దారుణం అంటాం. ఇప్పుడు మేడారం విషయంలోనూ అదే జరుగుతోంది.. దట్టమైన అడవికి కేంద్రంగా.. సమ్మక్క సారలమ్మ కు విడిదిగా మేడారం ఉంది. ఈ మేడారం లో రెండు సంవత్సరాలకు ఒకసారి ఫిబ్రవరి నెలలో జాతర జరుగుతుంది.. ఇది ఆసియా ఖండంలోనే అత్యంత పెద్దదైన గిరిజన జాతర. ఈ జాతరకు లక్షలాదిమంది భక్తులు వస్తుంటారు. దీనిని తెలంగాణ కుంభమేళాగా పేర్కొంటారు. అటువంటి ఈ ప్రాంతంలో మేడారం జాతరను గిరిజన పూజారులు దగ్గరుండి నిర్వహిస్తారు. వారి పూజా విధానం కూడా భిన్నంగా ఉంటుంది. అయితే మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో పూజలు నిర్వహించే పూజారులు ఇటీవల చనిపోయారు. నెలల వ్యవధిలోనే అనారోగ్యానికి గురై కన్నుమూశారు. పూజారులు ఇలా చనిపోవడం మిగతా వారికి సహజ ప్రక్రియ లాగా కనిపించినప్పటికీ.. ఆ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు మాత్రం ఏదో కీడు లాగా అనిపించింది. ఈ ఘటన జరిగిన కొద్ది రోజులకే ఇటీవల బీభత్సమైన గాలి ఆ ప్రాంతంలో వచ్చింది. మేడారం చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న అడవిని నేలమట్టం చేసింది. వేలాది వృక్షాలు నేలకూలాయి. ఈ ఘటన జరిగే ఒకరోజు ముందు అక్కడ ఉండే కోతులు, దుప్పులు, ఇతర అటవీ జంతులు కేకలు వేసుకుంటూ భయపడి దూరంగా వెళ్లిపోయాయి. అవి వెళ్లిపోయిన మరుసటి రోజు అక్కడ చండ ప్రచండమైన వేగంతో గాలులు వీచాయి. వేలాది వృక్షాలు నేలకొరిగాయి. వీటిని ప్రకృతిలో జరిగే మార్పు అని శాస్త్రవేత్తలు కొట్టి పారేసినప్పటికీ.. ఏదో జరుగుతోందనే భయం మాత్రం ఇక్కడి ప్రజల్లో ఉంది.ఇక బుధవారం తెలుగు రాష్ట్రాలలో నమోదైన స్వల్ప భూకంపం మేడారం కేంద్రం గానే మొదలైంది. బుధవారం ఉదయం మేడారం గద్దె స్వల్పంగా ఊగింది. ఉదయమే అమ్మ వార్లకు పూజలు చేయడానికి ఓ మహిళ అక్కడికి వచ్చింది. ఆమె అక్కడికి చేరుకోగానే కొంత సమయం తర్వాత గద్దెలు ఊగినట్టు కనిపించింది. ఆమెలో ఆందోళన మొదలైంది. ఆ తర్వాత ఈ విషయాన్ని బయటికి వచ్చి చుట్టుపక్కల ఉన్న వాళ్లకు చెప్పింది. ఆ తర్వాత వరంగల్, కరీంనగర్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో భూమి స్వల్పంగా కంపించింది. అయితే ఈ సంఘటనలు మొత్తం మేడారం, దాని చుట్టుపక్కల ప్రాంతాల కేంద్రంగా జరగడం అనేక అనుమానాలకు తావిస్తోంది. "మొన్న పూజారులు చనిపోయారు. నిన్న భారీగా చెట్లు కూలిపోయాయి. ఇవాళ భూకంపం వచ్చింది. చూస్తుంటే ఏదో జరుగుతోంది.. పెనువిపత్తు సంభవిస్తుందా? ప్రకృతి ఏమైనా చెప్పాలి అనుకుంటున్నదా? వీటన్నింటికీ మేడారం, దాని చుట్టుపక్కల ఉన్న ప్రాంతాలు కేంద్రాలు కావడం ఆందోళన కలిగిస్తున్నది. ఇటీవల జరిగిన జాతరలో అమ్మవార్లకు ఏమైనా తక్కువ జరిగిందా? జాతర నిర్వహణలో ఏదైనా అపచారం చోటు చేసుకుందా?" అనే అనుమానాలు మేడారం వాసుల్లో వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ఇవన్నీ ప్రకృతిలో సంభవించే మార్పులేనని, వీటికి విపరీతార్థాలు తీయొద్దని శాస్త్రవేత్తలు అంటున్నారు. మూఢనమ్మకాలను వ్యాప్తి చేయొద్దని సూచిస్తున్నారు.

**భయం..భయం**

మేడారం కేంద్రంగా భూ ప్రకంపనలు చోటు చేసుకోవడం సంచలనం కలిగిస్తోంది. భూ ప్రకంపనల వల్ల పెద్దగా నష్టం చోటు చేసుకోకపోయినప్పటికీ శాస్త్రవేత్తలు అధ్యయనంలో సరికొత్త విషయాలు వెలుగుచూస్తున్నాయి.. భూమికి ఐదు నుంచి 40 కిలోమీటర్ల లోతులో తక్కువ వ్యవధిలో భూ ప్రకంపనలు రావడంతో భూకంపం తీవ్రత స్వల్పంగా ఉందట. ఒకవేళ ఇది గనుక భూమికి 10 కిలోమీటర్ల లోతులో గనుక వచ్చి ఉంటే ప్రభావం అత్యంత తీవ్రంగా ఉండేదట. 35 కిలోమీటర్ల లోతులో భూ ప్రకంపనలు చోటు చేసుకోవడంతో ఉపరితలం పైన స్వల్పంగానే ప్రకంపనలు వచ్చాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.తెలంగాణలో మేడారం కేంద్రంగా బుధవారం ఉదయం భూ ప్రకంపనలు చోటు చేసుకోవడం సంచలనం కలిగించింది. అయితే ఇక్కడ మాత్రమే ఎందుకు భూ ప్రకంపనలు వచ్చాయనే ప్రశ్న అందరిలోనూ తలెత్తుతోంది. భూమి అనేది అనేక పొరలతో నిర్మితమై ఉంటుంది. ఈ పొరలు కదిలినప్పుడు మాత్రమే భూ ప్రకంపనలు చోటుచేసుకుంటాయి. జియాలాజికల్ సైంటిస్టుల అభిప్రాయం ప్రకారం భూమి ఉపరితలం కింద ఒక స్థానం ఉంటుంది. దానిని భూకంప కేంద్రం అంటారు. భూకంపం తీవ్రంగా వస్తే.. దాని ప్రభావం చాలా దూరం వరకు ఉంటుంది. ఉదాహరణకు 0.5 నుంచి 5.9 వరకు రిక్టర్ స్కేల్ పై నమోదైతే దానిని జియోలాజికల్ పరిభాషలో స్వల్ప భూకంపం అంటారు.. అప్పుడు భూమి కంపించిన తీరుకు ఇంట్లో ఉన్న ఫర్నిచర్ కింద పడిపోతుంది. ఒకవేళ అది 7 నుంచి 7.9 గా నమోదైతే భవనాలు నిట్ట నిలువునా కూలిపోతాయి. దారుణమైన పరిస్థితులు సంభవిస్తాయి. తెలంగాణ రాష్ట్రంలోని ములుగు జిల్లాలో మేడారం కేంద్రంగా బుధవారం ఏర్పడిన భూకంపం తీవ్రత 05.0 మాత్రమే. ఇది కూడా కొన్ని సెకన్ల వ్యవధిలోనే భూమి కంపించింది. ఈ స్థాయిలో భూకంపం 1969 లో ప్రసిద్ధ రామక్షేత్రం భద్రాచలంలో చోటుచేసుకుంది. ఇన్ని సంవత్సరాల అనంతరం భూకంపం రావడం ఇదే తొలిసారి.. అయితే మేడారం కేంద్రంగా భూకంపం రావడానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. నది ప్రవహించే చోట భూ ప్రకంపనలు వస్తాయి. ఎందుకంటే నది ప్రవాహం దాటికి భూమి లోపల పగులు ఏర్పడుతుంటాయట. అందువల్ల లోపలి పొరల్లో సర్దుబాటు జరుగుతుందట.. మేడారం ప్రాంతంలో భూకంపం రావడానికి కారణం ఇదేనని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే నదీ పరివాహక ప్రాంతాలు, బొగ్గు గనులు ఉండే ప్రాంతాలలో భూకంపం రావడానికి అవకాశం ఉండదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.. అయితే భూపాలపల్లి జిల్లా పరిధిలో బొగ్గు తవ్వకాలు విపరీతంగా జరుగుతున్నాయి. ములుగు లోను మట్టి తవ్వకాలు విస్తారంగా జరుగుతున్నాయి. అందువల్లే భూమి పొరల్లో సర్దుబాట్లు జరుగుతున్నాయి. బుధవారం అలాంటి సర్దుబాట్ల వల్లనే భూకంప తరంగాలు వేగంగా వ్యాపించాయని శాస్త్రవేత్తలు అంటున్నారు.. ఇక భూ ప్రకంపనలను సిస్మోగ్రాఫ్ అనే యంత్రం ద్వారా నమోదు చేస్తారు. దేశంలో నాలుగు సిస్మోక్ జోన్లు ఉన్నాయి. ఇందులో తెలంగాణ జోన్ -2 లో ఉంది. అయితే ఈ ప్రాంతంలో అత్యల్పంగానే భూకంపాలు వస్తాయట

# ఉమ్మడి ఖమ్మంలో దారులు మూసుకుపోయినట్టేనా




**ఖమ్మం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలో గులాబీ పార్టీ ఇంత వరకు గెలవలేదు ..తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత జరిగిన మూడు అసెంబ్లీ ఎన్నికలలో కారు పార్టీకి అక్కడ విజయం దక్కలేదు .. అయితే 2014 ఎన్నికల్లో వైసీపీ నుండి గెలిచిన తాటి వెంకటేశ్వర్లు. 2018 ఎన్నికల్లో తెలుగుదేశం నుంచి గెలిచిన మెచ్చా నాగేశ్వరరావులు తర్వాత పార్టీ ఫిరాయించి బీఆర్ఎస్ పార్టీలో చేరి ఆ పార్టీ ఎమ్మెల్యేలుగా కొనసాగారు. పార్టీ పిరాయించిన తాటి వెంకటేశ్వర్లుని 2018లో మెచ్చా నాగేశ్వరరావు ఓడిస్తే.. 2023లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన మెచ్చా నాగేశ్వర రావును ఓటర్లు ఓడించి ఇంటికి పంపించారు.అలాంటి అశ్వారావుపేట నియోజకవర్గంలో ఆ ఇద్దరు మాజీ ఎమ్మెల్యేల మధ్య జరుగుతున్న అంతర్గత పోరు గులాబీ కేడర్ని తీవ్ర గందరగోళంలోకి నెడుతోందంట. బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్న తాటి వెంకటేశ్వర్లు ? జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు, మెచ్చా నాగేశ్వరరావులను పద్ధతి మార్చుకోవాలని హెచ్చరిస్తున్నారు ?తాను ఎన్నికల్లో ప్రచారం చేయకుండా ఉంటే గత ఎన్నికల్లో మెచ్చా నాగేశ్వరరావుకు డిపాజిట్లు కూడా వచ్చేవి కావని స్టేట్‌మెంట్లు ఇస్తున్నారు. నాగేశ్వరరావు ఇటీవల నియోజకవర్గంలోని మామిడి తోటలో తనకు సమాచారం లేకుండా రేగా కాంతారావుతో సమావేశం ఏర్పాటు చేయడంపై తాటి వెంకటేశ్వర్లు గుర్రుగా ఉన్నారంట. దానిపై తన మనసులో ఉన్న బాధను ఆయన తన అనుచరుల ముందు ఏకరువు పెడుతున్నారంట.నియోజకవర్గంలో ఇలాంటి తోట రాజకీయాలు మానుకోవాలని తాటి వెంకటేశ్వర్లు మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఘాటుగానే విమర్శించటంతో బీఆర్ఎస్ పార్టీలో ఉన్న వర్గ విభేదాలు రోడ్డున పడ్డట్టైంది. స్థానిక సంస్థల ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో పార్టీని ముందుండి నడిపించాల్సిన ఇద్దరు నాయకులు ఇలా ఇంచార్జ్ పదవి కోసం ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తూ పార్టీ పరువును కాస్త బజారు కీడుస్తూన్నారంటూ కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు.వాస్తవానికి గత ఎన్నికల్లో ఓడినప్పటి నుంచి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు తనకు తానే పార్టీ ఇంచార్జ్ అని సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటున్నారు. ఇదే తాజాగా ఇద్దరు మాజీ ఎమ్మెల్యేల మధ్య చిచ్చుకు కారణంగా మారిందనే టాక్ వినిపిస్తోంది. ఒకరినొకరు విమర్శించుకుంటూ పార్టీ పరువును బజారుకిడిస్తున్నారనే వాదనలు బలంగానే వినిపిస్తున్నాయి. అశ్వారావుపేట నియోజకవర్గంలో వాస్తవానికి ఈ ఇద్దరి నేతల మధ్య వైరం ఈ నాటిది కాదు. తెలంగాణ ఏర్పడిన తర్వాత జరిగిన ఎన్నికల్లో వైసీపీ నుండి తాటి వెంకటేశ్వర్లు. తెలుగుదేశం పార్టీ నుండి మెచ్చా నాగేశ్వరావు పోటీ చేయగా తాటి వెంకటేశ్వర్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు.గెలిచిన ఆరు నెలల్లోనే తాటి వెంకటేశ్వర్లు అధికారం చేపట్టిన గులాబీ పార్టీలో చేరిపోయారు. 2018 ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తాటి వెంకటేశ్వర్లు పోటీ చేస్తే.. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా మెచ్చా నాగేశ్వరావు పోటీచేసి విజయం సాధించారు. అయితే మెచ్చా నాగేశ్వరరావు కూడా మారిన రాజకీయ పరిణామాలతో బీఆర్ఎస్ పార్టీలో చేరిపోయారు. అప్పటినుండి ఇద్దరూ మాజీ ఎమ్మెల్యేలు ఒకే పార్టీలో కొనసాగుతూ ఉన్నప్పటికీ అంతర్గతంగా వైరం కొనసాగుతూనే ఉంది.రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ఘోర ఓటమి తర్వాత ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గులాబీ పార్టీ ఇన్చార్జిలుగా ఎవరిని నియమించలేదు. కొత్తగూడెం జిల్లా పార్టీ అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అశ్వారావుపేట ఇన్చార్జ్‌గా ఎవరినీ నియమించలేదని పదపదే ప్రకటిస్తున్నారు . అయితే మెచ్చా నాగేశ్వరావు మాత్రం తానే ఇన్చార్జి అంటూ పార్టీ కార్యక్రమాలు చేస్తుండటం వాటికి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు మద్దతు ఇస్తుండటం. పార్టీ కార్యక్రమాలపై సమాచారం ఇవ్వకపోవటం పట్ల తాటి వెంకటేశ్వర్లు ఆగ్రహంతో రగిలిపోతున్నారు.ఇటీవల మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు అధ్యక్షతన రాగా కాంతారావు దమ్మపేట మండలంలో పర్యటించారు..ఈ పర్యటనలో భాగంగా మెచ్చా నాగేశ్వరావుకు చెందిన ఓ కొబ్బరి తోటలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశానికి ఎన్నికల సమయంలో పార్టీలో చేరిన సున్నం నాగమణి, భూక్యా ప్రసాద్, తాటి వెంకటేశ్వర్లు వంటి ముఖ్యనేతలకు సమాచారం అందలేదు..దీనితో ఆగ్రహించిన మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు దమ్మపేట మండల కేంద్రంలోని ఆయన స్వగృహంలో మీడియా సమావేశం ఏర్పాటుచేసి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మెచ్చా నాగేశ్వరావుల పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.మెచ్చా నాగేశ్వరావు మామిడి, కొబ్బరి తోట రాజకీయాల మానుకోవాలని , పార్టీలో అందర్నీ కలుపుకుని పోవాలని హితవు పలుకుతూ మాట్లాడారు. ఒక దశలో తాను ఎన్నికల ప్రచారంలో పాల్గొనకపోయుంటే కనీసం బిఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు కూడా దక్కేవి కావన్నారు. అలానే రేగా కాంతారావు రాజకీయాల్లో తనకంటే జూనియర్ అని, తాను బూర్గంపాడు ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో రేగా కాంతారావు పీఈటీ గా పనిచేస్తూ సెల్యూట్ కొట్టేవాడని అన్నారు.. జిల్లా అధ్యక్షుడిగా పనితీరు మార్చుకొకపోతే తనదారి తాను చూసుకుంటాననీ హెచ్చరికలు జారీ చేశారు. తాటి వెంకటేశ్వర్లు విమర్శల పై స్పందించిన రేగా కాంతారావు పార్టీలో ఉండటం ఇష్టం లేనివారే ఇలా మాట్లాడతారని యద్దేవా చేశారు. దాంతో ఇన్‌డైరెక్ట్‌గా తాటి వెంకటేశ్వర్లును పార్టీలో నుంచి పొమ్మని చెప్పినట్లైందన్న ప్రచారం జరుగుతుంది. రేగా కాంతారావు ఇలా స్పందించడానికి అసలు కారణం వేరే వుందంటున్నారు రాజకీయ విశ్లేషకులు.. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఇటీవల కాంగ్రెస్ పార్టీతో కలిసి పని చేస్తుండటంతో ఆయనను అనర్హుడిగా ప్రకటించాలని కోరుతూ బిఆర్ఎస్ కోర్టుకెక్కింది. ఆ స్థానానికి తిరిగి ఉపఎన్నిక వస్తుందేమోనని ఆశలు పెట్టుకున్న రేగా కాంతారావు,, భద్రాచలం నుండి పోటీ చేయాలని భావించారంట..అయితే తాటి వెంకటేశ్వర్లు అశ్వారావుపేట కాదంటే భద్రాచలానికి అయినా ఇన్చార్జిగా నియమించాలని పార్టీ అధిష్టానాన్ని కోరుతుండటంతో.. తన ఉనికికే ప్రమాదం వస్తుందని గ్రహించిన రేగా కాంతారావు ఆయన్ని టార్గెట్ చేస్తున్నారంట.జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ తుడిచిపెట్టుకొని పోవటంతో పార్టీని ముందుకు నడిపే నాథుడే కరువయ్యాడు. ఓ పక్క పార్టీ కార్యక్రమాలు నిర్వహించలేని పరిస్థితి.. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసేందుకు అభ్యర్థులే కరువయ్యారంటున్నారు. పార్టీలో వున్న అరకొర నేతలు పక్క పార్టీల వైపు చూస్తున్నారు.. ఇలాంటి దయనీయ స్థితిలో ఉన్న పార్టీలో ఆ ముగ్గురి మధ్య నడుస్తున్న మూడుముక్కలాట పార్టీ వర్గాలకు అంతుపట్టకుండా తయారవుతుందంట.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com